## ఆరోగ్య సమస్యల పరిష్కారానికి హెల్త్ కార్డు ఉపయోగం

గుంటూరు విద్య జనవరి 12 ప్రభాతవార్త : లక్ష్మీపురంలోని త్యాగరాయ కళావేదిక నందు జరిగిన దేశంలోనే మొట్టమొదటి ఉచిత ఓపి హెల్త్ కార్డు గుంటూరులో ప్రారంభించడం జరిగింది. దీనిని ప్రారంభించిన వారిలో వైద్యశ్రీ కంపెనీ సీఈవో పరిమి గిరి అలాగే కంపెనీ ప్రతినిధులు గణేష్ చంద్ర వంశీ గుంటూరు డీలర్ రమణమూర్తి అలాగే ఈ కార్డు నీ ప్రారంభించిన ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ శ్రీ శ్రీధర్ బాబు మరియు రిటైర్డ్ రైల్వే ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు రాఘవ బాబు శ్రీ చైతన్య ప్రిన్సి పాల్ రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగ వైద్యశ్రీ ప్రతినిధులు మాట్లాడుతూ ఈ వైద్యశ్రీ హెల్త్ కార్డును ఉపయోగించి ఏ రకమైన ఆరోగ్య సమస్యల పైన పూర్తి పరిష్కారం చూపిస్తుందని ఈ



వైద్య శ్రీ హెల్త్ కార్డు ద్వారా 25 రకాల స్పెషాలిటీస్ లో 150 ప్రముఖ హాస్పిటల్స్ నందు 200 మందికి పైగా స్పెషలిస్ట్ డాక్టర్ నుంచే దాదాపుగా 700 పైచేత ఓపి కన్సల్టేషన్లు పొందవచ్చునని కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు. ఈ వైద్య శ్రీ హెల్త్ కార్డు సేవలను గుంటూరు జిల్లాలోని ప్రజలందరూ ఈరోజు నుంచి ఉపయోగించుకోగలరని శ్రీ పరిమితి తెలియజేశారు. ఈ హెల్త్ కార్డును అందరికీ అందుబాటులో 699కే ఉంచుతున్నట్లు దానితోపాటు దీనికి గ్లూకోమీటర్లను కూడా ఫ్రీగా ప్రారంభ ఆఫర్ కింద కస్టమర్లకు అందజేస్తున్నట్టుగా తెలియజేశారు. పరిమితంగా ఉండే ఈ ఆఫర్ ని కస్టమర్లు అందరూ ఉపయోగించుకోవాల్సిందిగా కంపెనీ ప్రతినిధులు తెలియజేశారు.

## శ్రీ వికాస్ స్కూలులో స్వామి వివేకానందుని జయంతి వేడుకలు

గుంటూరు విద్య, జనవరి 12 ప్రభాతవార్త ,నెహ్రూనగర్ శ్రీవికాస్ స్కూల్ ఆవరణలో స్వామి వివేకానందుని జయంతి సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి.పాఠశాల డైరెక్టర్,రాష్ట్ర గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ దాసరి రాజా మాష్టారు, ఎస్ కే ఎస్ ఎం హై స్కూల్ బయాలజీ టీచర్ చదలవాడ శ్రీదేవి లు వివేకానందుని విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులను ఉద్దేశించి రాజా మాష్టారు మాట్లాడుతూ స్వామి వివేకానందుని జీవితం నేటి యువతరానికి ఆదర్శం అని,అందుకే, భారత ప్రభుత్వం వివేకానందుని జన్మదినాన్ని ''నేషనల్ యూత్ డ్డే గా నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమానికి స్కూల్ ఇంచార్జ్ భాస్కరరావు అధ్యక్షత వహించారు.



## దృఢ సంకల్పంతో ముందుకు సాగితే విజయం సొంతం

### ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డిసిపి సరిత

గుంటూరు విద్య జనవరి 12 ప్రభాతవార్త: లక్ష్య సాధన కోసం దృఢ సంకల్పంతో ముందుకు సాగితే ఎంతటి విజయన్నైనా సాధించవచ్చుని ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ డీసీపీ కె.జి.వి. సరిత అన్నారు. భాష్యం విద్యాసంస్థల ఆధ్వర్యంలో స్థానిక వికాస్ నగర్ లోని భాష్యం స్పోర్ట్స్ ఎరీనా గ్రౌండ్లో భాష్యం ఒలంపస్ పేరిట జరుగుతున్న భాష్యం సెంట్రల్ లెవల్ ఒలంపస్ క్రీడా పోటీల కార్యక్రమం మూడో రోజు ముగింపు ఘట్టానికి చేరుకుంది. సోమవారం క్రీడా పోటీల ఫైనల్స్ ను డీసీపీ సరిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోటీల్లో గెలుపోటములు సహజమని ఈ రోజు ఓడినవారు రేపు గెలుస్తారన్నారు. 60 వేలకు మందికి పైగా విద్యార్థులు ఈ భాష్యం ఒలంపస్ లో పాల్గొని తమ ఉత్తమమైన




ప్రదర్శనను ఇవ్వడం నిజమైన క్రీడా స్ఫూర్తిని తెలియజేస్తుందన్నారు. ఎన్ సీ సీ క్యాడెట్స్ బృందం ఓపెన్ పరేడ్లో ప్రదర్శించిన క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పోలీస్ అధికారిగా నన్ను గర్వపడేలా చేశాయన్నారు. ఓటమి శాశ్వతం కాదని అది భవిష్యత్తు విజయానికి మార్గం అవుతుందన్నారు. నేటి విద్యార్థులే రేపటి జాతీయ క్రీడాకారులు అన్నారు. విద్యార్థుల అద్భుతమైన ప్రదర్శనకు పిఈటి టీచర్లు, ఉపాధ్యాయులు, భాష్యం యజమాన్యం నిరంతర ప్రోత్సాహమే కారణమన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని సరిత పేర్కొన్నారు. క్రీడా పోటీలు ఆద్యంతం ఉత్కంఠభరితంగా సాగాయి. క్రికెట్ పోటీల్లో తొలుత డీసీపీ సరిత క్రీడాజ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించి క్రీడాకారులకు అభినందనలు తెలియజేశారు. ఓపెన్ పరేడ్లో క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.పోటీల్లో గెలుపొందిన జట్లకు ఛైర్మన్ భాష్యం రామకృష్ణ, వైస్ ఛైర్మన్ భాష్యం హనుమంతరావులు ట్రోఫీలను అందజేశారు. ఈ పోటీల్లో గెలుపొందిన జట్ల వివరాలు ఇలా ఉన్నాయి. భాష్యం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ భాష్యం సాకేత్ రామ్, భాష్యం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## వివిఐటియు విద్యార్థుల జాతిసమైక్యతా నడక 'దర్గా టు దుర్గా'

గుంటూరు విద్య జనవరి 12 ప్రభాతవార్త: స్వామి వివేకానంద జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటి విద్యార్థులు 15వ జాతిసమైక్యత నడక "దర్గా టు దుర్గా"ను నిర్వహించారు. గుంటూరు నగరంలోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా వద్ద గుంటూరు ట్రాఫిక్ డిఎస్పీ బి.శ్రీనివాసరావు జెండా ఊపి వివిఐటియు సమైక్యతా నడకను ప్రారంభించారు. గుంటూరులోని హజరత్ కాలేషా మస్తాన్ దర్గా నుండి జైన్ టెంపుల్, డోలాస్ నగర్ చర్చి మీదుగా విజయవాడ దుర్గ గుడి వరకు 33 కి.మీ. మేర సాగిన ఈ నడకలో విశ్వవిద్యాలయంకు చెందిన మూడువేలమంది విద్యార్థినీ విద్యార్థులు ఎన్.ఎస్.ఎస్, ఎన్.సి.సి విభాగాల క్యాడెట్స్



పాల్గొన్నారు. మార్గమధ్యంలో వివిధ దేవాలయాలు, చర్చిలలో విద్యార్థులు ప్రత్యేకపూజలు, ప్రార్థన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈసీఈ విభాగం అధ్యాపకేతర ఉద్యోగి నంబూరి మణికుమార్ రాణి రుద్రమదేవి వేషధారణలో ఆకట్టుకున్నాడు. విశ్వవిద్యాలయం ఛాన్సలర్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లాడుతూ, గత 14 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి విద్యార్థుల నుండి విశేషస్పందన లభిస్తున్నదని అన్నారు. దృఢసంకల్పంతో అనుకున్న పని మొదలు పెడితే లక్ష్యాన్ని సాధించగలమన్న నమ్మకం ఈ నడక అందిస్తుందని అన్నారు. విద్యార్థులలో ఐక్యమత్యం పెంపొందించి సమైక్యత చాటేందుకు ఈ నడక దోహదపడుతుందని అన్నారు. స్వామి వివేకానంద స్పూర్తితో విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని ముందుకు సాగాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని తెలియపరచేలా విద్యార్థులకు ఈ నడక తోడ్పడుతున్నదని అన్నారు. యువత దేశంపట్ల భక్తిభావంతో మెలగాలని వివేకనందుని స్ఫూర్తితో లక్ష్యాలు సాధించేందుకు కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు.

## రైతుసంఘం జాతీయ కౌన్సిల్ సమావేశాలు, వ్యవసాయ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయండి

గుంటూరు విద్య జనవరి 12 ప్రభాతవార్త: జనవరి 29,30,31, ఫిబ్రవరి 1న గుంటూరులోని టి.టి.డి కళ్యాణ మండపంలో జరిగే ఎ.ఐ.కె. యస్ జాతీయ కౌన్సిల్ సమావేశాల సందర్భంగా జనవరి 29 నుండి జరిగే వ్యవసాయ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలను జయప్రదం చేయాలని ఆహ్వాన సంఘం అధ్యక్షులు, మాజీ ఎమ్.ఎల్.సి కె.యస్ లక్ష్మణరావు కోరారు. సోమవారం అరండల్ పేటలో జరిగిన పత్రికా సమావేశంలో కె.యస్. లక్ష్మణరావు,ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి కృష్ణయ్య,కె ప్రభాకర్ రెడ్డి, సుందరయ్య కళా నిలయం అధ్యక్షులు ముత్తవరపు సురేష్ బాబు లు మాట్లాడుతూ ఈ నెల 29 నుండి ఫిబ్రవరి 1 వరకు గుంటూరులో నగరంలోని టి.టి.డి కళ్యాణ మండపంలో ఎ.ఐ.కె.యస్. జాతీయ కౌన్సిల్ సమావేశాలు జరుగుతున్నాయన్నారు. వీటిలో వివిధ రాష్ట్రాల నుండి ఢిల్లీ రైతు ఉద్యమంతో సహా వివిధ రైతాంగ ఉద్యమాలలో పాల్గొన్న 300 మంది రైతునాయకులు వస్తున్నారన్నారు. పార్లమెంట్ సభ్యులు, శాసన సభ్యులు మరియు ఎ.ఐ.కె. యస్ అధ్యక్షులు శ్రీ అశోక్ ధావలే, కార్యదర్శి విజు కృష్ణన్, మాజీ కార్యదర్శి హాననెల్లా, కోశాధికారి కృష్ణ ప్రసాద్ లాంటి వారందరితో పాటు ఎస్.కె. ఎమ్ ఎ.పి కన్వీనర్ వడ్డే శోమనాద్రీ లాంటి వారు హాజరవుతున్నారన్నారు. ఈ సందర్భంగా జనవరి 29 నుండి ఫిబ్రవరి 1 వరకు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో వ్యవసాయ ఎగ్జిబిషన్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ఎగ్జిబిషన్లో వ్యవసాయ రంగానిక సంబంధించి సుమారు 100 వరకు స్టాల్స్ వుంటాయన్నారు. మెడికల్, ఇంజనీరింగ్ విద్యార్థుల నూతన పరిశోధనలు, నూతన వ్యవసాయ పరికరాలు, విధానాలు, వ్యవసాయ సమస్యల పరిష్కారాలు, పత్యామ్నాయలతో కూడినవి స్టాల్స్నే వుంటాయన్నారు. వీటితో పాటు ప్రజాశక్తి వారు 50వేల రకాల పుస్తకాలు ప్రదర్శించబడతాయన్నారు. అదేవిధంగా జనవిజ్ఞాన వేదిక వారిచే సైన్స్ పరిశోధన పరికాల ప్రదర్శన, మ్యాజిక్ ప్రదర్శనలు, వ్యవసాయంపై సెమినార్లు నిర్వహించడం జరుగుతుందన్నారు.
ఎగ్జిబిషన్తో పాటు ప్రతిరోజు సాయంత్రం 5గరాలకు సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ప్రధానంగా అంబేత్కర్, వేమన, రైతేరాజు వంటి నాటికలు, వివిధ కళారూపాలు ప్రదర్శించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు షార్ట్ ఫిల్మిస్, చిత్రలేఖనం వంటి పోటీలు నిర్వహించాలని ఆహ్వాన సంఘం భావించిందన్నారు. గుంటూరులో పెద్దఎత్తున జరిగే ఈ కార్యక్రమాలలో జిల్లాలోని ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ పాత్రికేయుల సమావేశంలో రిటైర్డ్ ప్రొఫెసర్ టి.రత్నారావు, ప్రొఫెసర్ యన్. వేణుగోపాలరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్ కుమార్, కౌలు రైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశాల పోస్టర్లను ఆవిష్కరించారు.

# గుంటూరు వార్త

## గుంటూరు కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా మయూర్ అశోక్



గుంటూరు కార్పొరేషన్, జనవరి 12 ( ప్రభాత వార్త ): గుంటూరు కార్పొరేషన్ నూతన కమిషనర్ గా 2018 ఐఏఎస్ ఏపీ క్యాడర్ కు చెందిన కథావటే మయూర్ అశోక్ ని ప్రభుత్వం నియమించింది. విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ విధులు నిర్వహిస్తున్న కె. ఎం. అశోక్ ని గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. మహారాష్ట్రకు చెందిన ఆయన 2018లో ఏపీ క్యాడర్లో ఐఏఎస్ సాధించారు. ఐఐటీ ముంబై నుంచి మెటలర్జీలో బీటెక్ పూర్తి చేశారు. ఐఏఎస్ కు ఎంపికయ్యాక తెనాలిలో సబ్ కలెక్టర్ గా, జాయింట్ కలెక్టర్ అఫ్ హౌసింగ్ గా విజయనగరంలో గతంలో పనిచేసే ఏడాదిపాటిగా విశాఖపట్నం జాయింట్ కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న కె ఎం అశోక్ ను రాష్ట్ర ప్రభుత్వం గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ పులి శ్రీనివాసులుబదలీ

### మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు

గుంటూరు కార్పొరేషన్, జనవరి 12,ప్రభాతవార్త: గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న పులి శ్రీనివాసులును ప్రభుత్వం బదిలీ చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏపీ సచివాలయంలో రెవెన్యూ విభాగంలో విధులు నిర్వహించే పులి శ్రీనివాసులును అప్పట్లో డిప్యూటేషన్ పై గుంటూరు కార్పొరేషన్ లో అదనపు కమిషనర్ గా నియమించారు. అదనపు కమిషనర్ గా విధులు నిర్వహించే సమయంలోనే అప్పటి కమీషనర్ బదిలీ కావడంతో ఇన్చార్జి కమిషనర్ గా నియమించడం, ఎఫ్ఏసితో కమిషనర్ గా నియమించారు. ఆ తర్వాత ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రంలో ఆర్డీవో గా, మెప్మా పీడీగా వివిధ హోదాల్లో పనిచేసిన పులి శ్రీనివాసులును సుమారు 15 నెలల క్రితం గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ గా నియమించారు. అప్పటినుంచి గుంటూరు కార్పొరేషన్ కమిషనర్ గా విధులు నిర్వర్తిస్తున్న పులి శ్రీనివాసులను సోమవారం బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఆయన మార్కాపురం జాయింట్ కలెక్టర్ గా నియమిస్తూ ఆ ఉత్తరువులలో పేర్కొంది. ఒకపక్క గుంటూరు నగరంలో సంక్రాంతి సంబరాలు అటహాసంగా జరుగుతున్న తరుణంలో కమిషనర్ బదిలీ వ్యవహారం అటు కార్పొరేషన్ అధికార వర్గాలలో, ఇటు నగర ప్రజలలో చర్చనియాంశమైంది.



## ప్రజల సమస్యలు పరిష్కరించే బాధ్యత అధికారులపై ఉంది

గుంటూరు కార్పొరేషన్, జనవరి 12 ( ప్రభాతవార్త ) : నగరంలో ప్రజలు ఎదుర్కొన్న ప్రధాన సమస్యల పరిష్కారం పై ఎంతో ఆశగా ఫిర్యాదు చేసేందుకు వస్తారని నిర్దేశిత గడువులోగా పరిష్కరించే బాధ్యత అధికారులపై ఉందని నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు అన్నారు. కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశ మందిరంలో సోమవారం ప్రజా ఫిర్యాదు పరిష్కార వేదికలో భాగంగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. తొలుత డయల్ యువర్ కమిషనర్ కు 13 ఫిర్యాదులు, అనంతరం నిర్వహించిన పిజిఆర్ఎస్ కు 25 మంది అర్జీ చేసినట్టు తెలిపారు. గతంలో పెండింగ్ ఉన్న వాటి తో పాటు, ప్రస్తుతం వచ్చిన ఫిర్యాదులను నిర్దేశిత గడువు లోగా ఒక పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్క అధికారి ఈ కార్యక్రమానికి పూర్తి నివేదికతో హాజరు కావాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ ఈ వెంకటేశ్వరరావు, సీఎం ఓహెచ్ శాంతి కళ, డిప్యూటీ కమిషనర్ సిహెచ్ శ్రీనివాస్, అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## కాకాని శివాలయములో సంక్రాంతి సంబరాలు

గుంటూరు వెస్ట్, జనవరి 12,ప్రభాతవార్త:పెదకాకానిలో వేం చేసియున్న శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానము నందు తెలుగు సాంప్రదాయ వాతావరణము ప్రతిబింబించు విధముగా సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవముగా బుధవారము భోగి పండుగ రోజున దేవస్థానములో ఏర్పాటు చేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు.ఉదయం గం. 5.00 లకు భోగి మంటలు, 7.00లకు విశేష గోపూజ మహోత్సవము 9.00 లకు పొంగళ్ళు చేయుట మధ్యాహ్నాంగం. 3.00 గంటలకు మహిళలకు ముగ్గులు పోటీలు,సాయంత్రంగం. 4.00 లకు చిన్నారులకు భోగి పండ్లు పోయుట జనవరి 14 న బుధవారము భోగి పండుగ రోజు ఉదయం గం.8.30 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా హరిదాసులు, జంగం దేవరులు, కొమ్ముదాసులు, బ్యాండ్, సన్నాయి మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును. ఆలయ ప్రాంగణములో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి పోటీల నందు ప్రథమ, ద్వితీయ, తృతీయ శ్రేణి విజేతలకు బహుమతులు అందించబడునని దేవస్థాన కార్యనిర్వహణాధికారి తెలియజేసినారు. సంక్రాంతి పండుగ రోజున జనవరి 15 న గురువారము సంక్రాంతి పర్వదినముఉదయం గం.9.00 నుండి శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్ల గ్రామోత్సవము, సదరు గ్రామోత్సవము నందు సంక్రాంతి సాంప్రదాయము ఉట్టిపడు విధముగా గంగిరెద్దులు సన్నాయి, మేళతాళములతో అత్యంత వైభోపేతముగా పెదకాకాని పుర వీధులలో శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వరస్వామి వార్లకు గ్రామోత్సవము నిర్వహించబడును.పై కార్యక్రమములు నందు భక్తులు, పెదకాకాని మండల, గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో దేవస్థానమునకు విచ్చేసి దేవస్థానము వారు నిర్వహించు సంక్రాంతి వేడుకలలో పాల్గొని ప్రాచీన సంప్రదాయములు, ఆచారములు భావి తరములకు తెలియజేయుటకు సదరు అవకాశమును వినియోగించుకొనవలసినదిగా కార్యనిర్వహణాధికారి గోగినేని లీలాకుమార్ ఉపకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి తెలియపరిచారు.



## శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవ సేవకు ఫంట్ బల్లకట్టు అందజేత

గుంటూరు వెస్ట్, జనవరి 12,ప్రభాతవార్త:పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి శివరాత్రి బ్రహ్మోత్సవములలో శ్రీ స్వామి, అమ్మవార్ల తెప్పోత్సవమునకు వినియోగించుటకు గుంటూరు వాస్తవ్యులు కొరిటాల శ్రీ ఉదయ వెంకట రమణరావు ధ++ శ్రీమతి సుజాత లక్ష్మీ దంపతులు



వారి కుమారులు యోగా శ్రీరామ్, హేమంత్‌లతో కలిసి ఘుమారు 10లక్షలు విలువ కలిగిన 30ని15 సైజు కలిగిన ఫంట్ (బల్లకట్టు) సోమవారము ఆలయ అర్చకస్వాములు, వేదపండితులు ప్రత్యేక పూజలు అనంతరము ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ ద్వారా దేవస్థానమునకు అప్పగించినట్లు తెలిపారు. దాత కుటుంబ సభ్యులకు ప్రత్యేక దర్శనము, ఆలయ వేదపండితులు, అర్చకస్వాములచే వేద ఆశీర్వచనము చేయించి శ్రీ స్వామి వారి శేష వస్త్రముతో సత్కరించి, లడ్డు ప్రసాదము, చిత్రపటము అందజేసినట్లు ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఆలయ వివిధ అభివృద్ధి పనులకు, నిత్య అన్నప్రసాదమునకు, గోశాల నిర్వహణకు దాతలు సహాయ సహకారములు అందిచవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు.

## పోలీసుల కార్డన్ సర్చ్

గుంటూరు క్రైమ్, జనవరి12,ప్రభాతవార్త:గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల నిర్మూలనే లక్ష్యంగా గుంటూరు జిల్లాలో పోలీసులు విస్తృత కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు గంజాయి,ఇతర మత్తు పదార్థాల అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించేందుకు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ల లో ఈ తనిఖీలలో భాగంగా అనుమానితులు, గంజాయి కేసుల్లో పాత నేరస్తులు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తుల నివాసాలను పరిశీలించి, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.గంజాయి వ్యాపారాలు, వినియోగం, సరఫరాకు పాల్పడితే కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో మెలగాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించమని పోలీసులు స్పష్టం చేశారు.వెస్ట్ డీఎస్పీ కే. అరవింద్ నేతృత్వంలో అరండల్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలోని శివనాగరాజు కాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.ఈ తనిఖీలలో సరైన ధ్రువపత్రాలు లేని 24 ద్విచక్ర వాహనాలు,3 ఆటోలు గుర్తించి సీజ్ చేయబడ్డాయి.తెనాలి డీఎస్పీ జనార్దన్ ఆధ్వర్యంలో పొన్నూరు పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ।దీదీవీ ఇళ్లలో తెల్లవారుజాము నుంచి కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది.ఈ ఆపరేషన్‌లో అనుమానితుల ఇళ్లలో సోదాలు చేసి, స్థానిక రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.సరైన ధ్రువపత్రాలు లేని 80 ద్విచక్ర వాహనాలు,2 కార్లు గుర్తించబడ్డాయి.గంజాయి అమ్మకం, సరఫరా సంబంధిత సమాచారం ఆధారంగా ఈ ఆపరేషన్లు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.శాంతి భద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్థానికులతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించి, గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలను వివరించారు.యువత భవిష్యత్తు నాశనం కాకుండా, కుటుంబాలు కలహరహితంగా ఉండేందుకు సమాజం మత్తు పదార్థాలపై జాగ్రత్తగా ఉండాలని డీఎస్పీ పిలుపునిచ్చారు.గంజాయి నిర్మూలనలో ప్రజల సహకారం అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. గంజాయి రహిత జిల్లాగా గుంటూరును తీర్చిదిద్దడమే ప్రధాన లక్ష్యంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆధ్వర్యంలో జిల్లా పోలీసులు నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెనాలి డీఎస్పీజనార్దన్ రావు,వెస్ట్ డీఎస్పీ అరవింద్ , తెనాలి, వెస్ట్ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.




## సీసీ కెమెరాల సేవను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

గుంటూరు క్రైమ్, జనవరి12,ప్రభాతవార్త:తాళం వేసి మూసివున్న ఇళ్ల భద్రత కోసం పోలీస్ వారు ఉచితంగా అందించే సీసీ కెమెరాల సేవను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కోరారు.సంక్రాంతి సందర్భంగా ప్రజల భద్రతకు పోలీసుల ప్రత్యేక చర్యలుసంక్రాంతి పండుగ సందర్భంగా చాలా మంది తమ స్వగ్రామాలకు లేదా ఇతర ప్రాంతాలకు ప్రయాణిస్తారు. ఆ సమయంలో ఇళ్లకు తాళం వేసి వెళ్తారు. ఈ సందర్భంలో దొంగతనాలు లేదా ఇతర అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు, గుంటూరు జిల్లా పోలీస్ వారు అమలులోకి తీసుకొచ్చారు. లిబీలీళీ సేవ ముఖ్యాంశాలు: తాళం వేసి మూసివున్న ఇళ్ల వద్ద సీసీ కెమెరాలు అమర్చి, యజమానులు తిరిగి వచ్చే వరకు పటిష్ఠ పర్యవేక్షణ ఏర్పాటు.ఇళ్ల పరిసరాల్లో అనుమానాస్పద కదలికలు ఉంటే వెంటనే స్పందించే అధునాతన సాంకేతిక సీసీ కెమెరాల వ్యవస్థ.ఆ ప్రాంతాల్లో అదనపు పోలీస్ గస్తీ, రాత్రి పేట్రోలింగ్‌తో భద్రత బలోపేతం.ఏదైనా అవాంఛనీయ సంఘటన సంభవిస్తే నిమిషాల్లో ఘటనా స్థలానికి చేరుకునే విధంగా ప్రత్యేక ప్రణాళిక.ఈ లిబీలీళీ సేవను పోలీస్ శాఖ ఉచితంగా అందిస్తోంది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.వ్యవస్థ విధానం:తాళం వేసి ఉన్న ఇళ్ల వివరాలను యజమానులు సమీప పోలీస్ స్టేషన్‌లో నమోదు చేసుకోవాలి.గస్తీ (బీట్) పోలీస్‌లు, సీసీ కెమెరాలు, నైట్ పేట్రోలింగ్ ద్వారా ఆ ఇళ్లను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తారు. అనుమానాస్పద కదలికలు కనిపిస్తే, సీసీ కెమెరాలు వెంటనే పోలీస్ కంట్రోల్ రూమ్‌కి సమాచారాన్ని పంపిస్తాయి.పోలీసులు తక్షణమే స్పందించి, సంఘటనా స్థలానికి చేరుకుంటారు.లిబీలీళీ ద్వారా లాభాలు:చోరీలు, అక్రమ ప్రవేశాలు నివారించబడతాయి.ప్రజల ఆస్తుల భద్రత పటిష్టంగా ఉంటుంది.ప్రజలు - పోలీసుల మధ్య సమన్వయం మరింత బలపడుతున్నారు.



## విశిష్ట సేవలకు పురస్కారం

గుంటూరు విద్య జనవరి 12 ప్రభాతవార్త : గుంటూరుకు చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, కేర్‌వెల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ షేక్ నాగూర్ భాషా టైమ్స్ ఆఫ్ ఇండియా ఐకాన్స్ అవార్డు ను విజయవాడలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలోరాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్య కుమార్ యాదవ్ చేతుల మీదుగా ఈ ప్రతిష్ఠాత్మక అవార్డును అందుకున్నారు. ప్రస్తుతం గుంటూరు జీజీహెచ్‌లో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ, అత్యాధునిక గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్య సేవలను పేద ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చినందుకు ఈ గౌరవం లభించింది.ఇంతకు ముందు కూడాక్రికెట్ లెజెండ్ సునీల్ గవాస్కర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న డాక్టర్ నాగూర్ భాషా ,కేర్‌వెల్ హాస్పిటల్ ద్వారా పేదలకు ఉచిత వైద్య సేవలు అందిస్తూనిరంతరం ప్రజాసేవలో ముందున్నారు. గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలకు గుర్తింపుగాటైమ్స్ ఆఫ్ ఇండియా వారు ఈ ఐకాన్స్ అవార్డును ప్రదానం చేశారు.ఈ సందర్భంగాడాక్టర్ నాగూర్ భాషా కి గుంటూరుకు చెందిన పలువురు వైద్యులు, శ్రేయోభిలాషులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.




## ఏఎన్‌యు దూరవిద్య పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలి

### - రెక్టార్ ప్రొఫెసర్ శివరాం ప్రసాద్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి12, ప్రభాతవార్త: ఈనెల 20 నుంచి ప్రారంభమయ్యే ఏఎన్‌యు దూరవిద్య పరీక్షలు పగడ్బందీగా నిర్వహించాలని ఏఎన్‌యు రెక్టార్ ప్రొఫెసర్ ఆర్.శివరాం ప్రసాద్ ఆదేశించారు. సోమవారం దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించే పరిక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రెక్టార్ హాజరయ్యా రు. ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. పరీక్షలు ప్రశాంతగా నిర్వహించేందుకు ప్రతీ ఒక్కరు సహకారం అందించాలన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి.సింహాచలం మాట్లాడుతూ పరిక్షా కేంద్రాల నిర్వాహకులు వర్సిటీ ప్రతిష్టను ఇనుమడింపచేసేలా పరీక్షలు నిర్వహించాలన్నారు. ఎటువంటి సందేహాలు ఉన్నా వర్సిటీకి తెలియజేయాలన్నారు. దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ ఆచార్య వి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో మాస్ కాపీయింగ్‌కు పాల్పడితే పరిక్షా కేంద్రాల రద్దుకు వెనుకాడబోమన్నారు. కేంద్రాలను ఏదమైనా బిల్లులు పెండింగ్‌లో ఉంటే విడుదల చేస్తామన్నారు. పరిక్షా కేంద్రాల/ స్టడీ సెంటర్‌ల నిర్వాహకులు తమకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, వివిధ పనులనిమిత్తం వర్సిటీకి వస్తే సేద తీరేందుకు ప్రత్యేక రూమ్ ఎలాట్‌చేయాలని, ఒక రోజు ఇక్కడే ఉండే పరిస్థితి ఉంటే వర్సిటీ గెస్ట్ హౌస్ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో పరీక్షల ఇన్‌చార్జ్ కోఆర్డినేటర్ డి.రామచంద్రన్, తదితరులు పాల్గొన్నారు.



వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

CHANGE OF NAME
★ కోటా సుబ్రహ్మణ్యం లేదా సుబ్రహ్మణ్యం కోట అను నేను నా పేరును కోటా వెంకట సుబ్రహ్మణ్యం గా మార్చుకోవడం అయినది. కనుక యావన్మందికి తెలియచేస్తున్నాను.
(Ro.No.38589)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## వసతిగృహాలలో దోమలమందు పిచికారీ



విజయపురిసౌత్, జనవరి 12 ప్రభాతవార్త: జిల్లా కలెక్టరు, జిల్లా వైద్యశాఖాధికారి, జిల్లా మలేరియా అధికారుల ఆదేశాల మేరకు స్థానిక విజయపురిసౌత్‌లోని వసతిగృహాలలో దోమలు మందు పిచికారీ చేశారు. దోమలమందు మలాథియాన్ పిచికారీ చేయడం వల్ల విద్యార్థులకు మలేరియా, డెంగీ, చికెన్‌గన్యా లాంటి వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని మాచర్ల సబ్‌యూనిట్ అధికారి డి.లక్ష్మయ్య అన్నారు. కార్యక్రమంలో మలేరియా సూపర్‌వైజర్ టి.నాగేశ్వరరావు, ఆరోగ్య కార్యకర్త డి.శ్రీనివాసరావు, పుష్పలత, ఏఎన్ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర వైసీపీ డైరీ ఆవిష్కరణ



విజయపురిసౌత్, జనవరి 12 ప్రభాతవార్త: నూతన సంవత్సర వైసీపీ డైరీని వైసీపీ రాష్ట్ర వలంటరీ వింగ్ సంయుక్త కార్యదర్శి పండ్ల మనోజ్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని అన్నారు. అనంతరం నాయకులకు, కార్యకర్తలకు డైరీలు పంచిపెట్టారు. ముందుగా విజయపురిసౌత్ విచ్చేసిన మనోజ్‌ని రామిరెడ్డి, కృష్ణారెడ్డిలు దుశ్శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో విజయపురిసౌత్ కమిటీ అధ్యక్షుడు తంగిరాల రామిరెడ్డి, మండల మైనార్టీ నాయకులు మహమ్మద్, ఇస్మాయిల్, రషీద్, కృష్ణారెడ్డి, ఫణి, పూరి, మట్టపల్లి బ్రహ్మం, నాసరయ్య, పుల్లయ్య, నారాయణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసి వెళ్లిన గృహాలకు రక్షణగా ఎల్‌హెచ్‌ఎంఎస్

గురజాల, జనవరి 12 ప్రభాతవార్త : ఉద్యోగ, వ్యాపార, వివాహాలు, పండుగలు లేదా ఇతర అవసరాలతో కొంతకాలం గృహాలకు తాళాలు వేసి వెళ్లే ప్రజలకు ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మోనిటరింగ్ సిస్టం) ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని సీఐ ఆవుల భాస్కర్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తాళం వేసిన గృహాలకు దొంగల భారి నుంచి రక్షణ కల్పించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్‌హెచ్‌ఎంఎస్‌ను అమలులోకి తీసుకొచ్చిందన్నారు. ఇంటికి తాళాలు వేసి వెళ్లే ప్రజలు పోలీస్‌స్టేషన్లో సమాచారం అందిస్తే ఎల్‌హెచ్‌ఎంఎస్ వ్యవస్థ ద్వారా అమర్చిన సీసీ కెమెరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో ఉన్న పోలీసు కంట్రోల్ కేంద్రం నిరంతర పర్యవేక్షణ జరుపుతుందన్నారు. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే నిమిషాల్లోనే ఘటనా స్థలానికి చేరుకునేలా ప్రణాళిక సిద్ధమైందన్నారు. గస్తీ, సీసీ కెమెరాలు, నైట్ పెట్రోలింగ్ ద్వారా గృహాలను క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తారన్నారు. ప్రజల ఆస్తులకు పోలీసు శాఖ పటిష్ట భద్రత కల్పిస్తుందన్నారు. చోరీలు, అక్రమ ప్రవేశాలు నివారించబడతాయన్నారు. నేరాల నివారణలో ప్రజలు, పోలీసుల మధ్య సమన్వయం భలోపేతం అవుతుందని సీఐ భాస్కర్ తెలిపారు.

## ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించిన పల్నాడు జిల్లా ఎస్పీ

నరసరావుపేట క్రైమ్, జనవరి 12 ప్రభాతవార్త :: ఈ ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజల నుండి కుటుంబ,ఆర్థిక,ఆస్తితగాదాలు,మోసం మొదలగు ఆయా సమస్యలకు సంబంధించి 62 ఫిర్యాదులు అందాయి. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ద్వారా వచ్చిన ఫిర్యాదుల కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కరించడానికి కృషిచేయాలని ఎస్పీ సూచించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ప్రజలకు వారిఫిర్యాదులను రాసి పెట్టడంలో పోలీస్ సిబ్బంది సహాయ సహాయ సహకారాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ సంతోష్ ,మహిళా పోలీస్ స్టేషన్ డీస్పీ వెంకటరమణ పాల్గొన్నారు.

## ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో వివేకానందుని 162వ జయంతి



నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :: ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం స్వామి వివేకానందుని 162వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రేవతి హాజరయ్యారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్ కరీం, డైరెక్టర్ మస్తాన్ షరీఫ్ పాల్గొని మాట్లాడారు. ప్రిన్సిపాల్ నాగమల్లేశ్వరరావు అధ్యక్షత వహించారు. వక్తలు మాట్లాడుతూ స్వామి వివేకానందుని జయంతి యువతకు స్ఫూర్తి అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలలో స్వామి వివేకానంద తన ప్రసంగాలతో దేశ ప్రతిష్టతను పెంచారని పేర్కొన్నారు. సమాజంలో సామాజిక మార్పుకు కృషి చేసిన మహనీయుడని , వారి సేవలనుగుర్తుచేశారు. వివేకానందుని విగ్రహానికిపూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యుత్ చార్జీల అంశంలో కూటమి ప్రభుత్వం రికార్డులు తిరగ రాసింది : టిడిపి

నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త :: దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఏ ప్రభుత్వం చేయనటువంటి సంక్షేమ కార్యక్రమాలను కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ట్రూ అప్ చార్జీల



భారాన్ని కూటమి ప్రభుత్వమే భరిస్తుంన్నారు. ప్రజలపై భారాలు మోపకూడదని సీఎం చంద్రబాబు నాయుడు ఈనిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. గతంలో వైసిపి ప్రభుత్వం 11 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిందని చేశారు. అదేవిధంగా విద్యుత్ కొనుగోళ్లలో 1000 కోట్లను సీఎం చంద్రబాబు సూచనలతో ప్రభుత్వం ఆదా చేసిందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు ఏడాదిన్నర కాలంలో ఒక్క రూపాయిని కరెంటు చార్జీల పేరుతో కూడా ప్రజలపై అదనపు భారంగా మోపలేదన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో అన్ని వర్గాప్రజలలోను సంతోషం వ్యక్తమవుతుందని వివరించారు. కూటమి ప్రభుత్వం మంచి ప్రభుత్వమని విద్యుత్ చార్జీల విషయంలో మరోసారి నిరూపిమైందని దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య అన్నారు.

## చీమలమర్రిలో సింజెంటా ముగ్గుల పోటీలు

నకరికల్లు, జనవరి 12 ప్రభాతవార్త :: నకరికల్లు మండలం చీమలమర్రి గ్రామంలో సింజెంటా కంపెనీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా రైతు కుటుంబ సభ్యులకు ప్రత్యేకంగా ముగ్గుల పోటీలను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మండల



వ్యవసాయ అధికారి దేవదాసు గారు మరియు ప్రముఖ రిటైలర్ కనకయ్య గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు పాటించాలని కోరారు. ముఖ్యంగా పంటలను ఆశించే చీడపీడల నివారణకు సింజెంటా అందిస్తున్న ఇన్సిపియో , వెస్టోరియా ప్రో, మరియు సెగురిస్ ఎవో వంటి ఉత్పత్తుల పనితీరును, వాటిని ఉపయోగించే విధానాన్ని రైతులకు క్లుప్తంగా వివరించారు.అనంతరం ముగ్గుల పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. రైతు కుటుంబాల చురుకైన భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహ భరితంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు

మాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త: స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద జయంతి వేడుకలు శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక పరిమళాలను ప్రపంచ వ్యాప్తం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు గంధ్రకోట శివసుందర ప్రసాద్, షేక్ చినలాలుసాహెబ్, ముత్యాల పాపిరెడ్డి, హరిబాబు, ఆర్టీసీ శ్రీనివాసరావు, ఇరువంటి శ్రీనివాసరావు, బి.రామయ్య, కె.శ్రీనివాస్, పి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు



మాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పట్టణ సీఐ తురక వెంకటరమణ అన్నారు. శివారు ప్రాంతాలైన ఆర్టీసీ గ్యారేజ్, గుంటూరు రోడ్డు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రోడ్డు మార్గంలో స్టిక్కరింగ్‌తో కూడిన డ్రమ్ములను ఏర్పాటు చేయించారు. ఊరికి వెళ్లేటప్పుడు పోలీసు స్టేషన్లో తెలియజేస్తే మీ ఇంటి పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి: జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా

నరసరావుపేట, జనవరి 12 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వివిధ రకాల సమస్యలతో వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా అర్జీలను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు



అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి 142 అర్జీలను జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతికా మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టి పనిచేయాలని కోరారు. జిల్లా అధికారులు అర్జీలను సకాలంలో పరిష్కరించాలని, ఆయా శాఖల పరిధిలో పిజిఆర్ఎస్ గ్రీవెన్స్ పై ఆడిట్ నిర్వహించాలన్నారు. అర్జీదారులతో మాట్లాడాలని, పెండింగ్ ఆడిట్ పూర్తి చేయాలన్నారు. జిల్లా అధికారులు ఎలాంటి పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి విద్యార్థులకు వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలని కోరారు. విద్యా జ్యోతి స్టడీ మెటీరియల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పంపిణి చేశారు.

## పల్నాడు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా సంజన సింహా

నరసరావుపేట జనవరి 12 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లా నూతన జాయింట్ కలెక్టర్ గా సంజన సింహా సోమవారం బాధ్యతలను స్వీకరించారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ గా సేవలు అందించిన సూరజ్ గనూరే ఇటీవల బదిలీపై వెళ్లడంతో నూతనంగా జాయింట్ కలెక్టర్ ను ప్రభుత్వ నియమించింది. గతంలో తెనాలి సబ్ కలెక్టర్ కార్యాలయంలో సేవలందించిన సంజనా సింహ



బదిలీపై పల్నాడు జిల్లా కలెక్టరేట్కు విచ్చేశారు. జిల్లా ప్రగతికి, ప్రజా సంక్షేమానికి తమ వంతు విధులు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను విస్తృతస్థాయిలో అర్హులైన వారికి అందించే కార్యక్రమాలను తమ పరిధిలో పూర్తిస్థాయిలో అమలు చేస్తామన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాల ప్రజాప్రతినిధులు, అన్ని వర్గాల ప్రజల సహకారం తీసుకుంటామని జాయింట్ కలెక్టర్ సంజన సింహా అన్నారు.

## వృద్ధాశ్రమానికి నిత్యవసర సరుకులు అందజేత

నకరికల్లు, జనవరి 12 ప్రభాత వార్త: : నరసరావుపేటలోని ప్రముఖ కొండవీడు ఇఎన్టీ హాస్పిటల్స్ వైద్యులు డా. కంజుల దరహాస జన్మదిన సందర్భంగా సోమవారం వెస్ట్ వీరయ్యపాలెంలోని శ్రీకరుణ ఆశ్రమానికి నిత్యావసరసరుకులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డితో



కలిసి, కంజుల దరహాస వృద్ధాశ్రమానికి బియ్యం, పప్పు, పండ్లను, అలాగే అక్కడి వృద్ధులకు టవల్స్, బెడ్ షీట్స్ ను పంపిణి చేశారు. జనం తన జన్మ దినోత్సవాన్ని వృద్ధాశ్రమంలో జరుపుకొని, వృద్ధులకు సేవ చేసే భాగ్యం కలగడం ఆనందాన్ని కలిగించిందని కంజుల దరహాస పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవా కార్యకర్త ఎం. కాశయ్య, వి. రాము, హాస్పెటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు ప్రభుత్వం కృషి : ఎమ్మెల్యే

రొంపిచర్ల, జనవరి 12 ప్రభాతవార్త : స్వచ్ఛ సంక్రాంతి - స్వచ్ఛ గ్రామ పంచాయతీ కార్యక్రమంలో భాగంగా రొంపిచర్ల మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రత్యేక మెగా శానిటేషన్ డ్రైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నుండి గ్రామంలోని ప్రధాన వీదుల గుండా మండల ప్రజా పరిషత్ కార్యాలయం వరకు సుమారుగా రెండు కిలోమీటర్లు ఎమ్మెల్యే అరవిందబాబు చీపిరి చేతపట్టి రోడ్లను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉండాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత



కార్యక్రమాలను ప్రజల భాగ స్వామ్యంతో విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. రొంపిచర్లలో డ్రైనేజీ శుభ్రత, చెత్త తొలగింపు, రహదారుల పక్కన పేరుకుపోయిన మురుగును తొలగించడం వంటి పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టినట్లు తెలిపారు.పరిశుభ్రమైన పరిసరాలు ఆరోగ్యకరమైన సమాజానికి పునాది అని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛతపై బాధ్యత తీసుకొని గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. .... మండల పరిషత్ కార్యాలయంలో సంక్రాంత్రి సంబరాలు.. రొంపిచర్ల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ఎమ్మెల్యే అరవింద బాబు పాల్గొన్నారు. కార్యాలయ ఆవరణంలో నిర్వహించిన ముగ్గుల పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ముగ్గులు వేసిన మహిళలకు బహుమతలను అందజేశారు. పండుగ సందర్భంగా నిర్వహించిన భోగి మంటలు, బొమ్మల కొలువు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు పల్లెల నాగిరెడ్డి, గాడిపర్తి సురేష్, పులుకూరి జగ్గయ్య,మొండితోక రామారావు, శాఖమూరి రామ్మూర్తి, లింగా వెంకటేశ్వర్లు, గంగవరపు లింగారావు, అధికా.. రులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగువారి సంస్కృతిని భావితరాలకు తెలియజేయాలి

నరసరావుపేట,జనవరి 12 ప్రభాతవార్త ::నరసరావుపేట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. కార్యక్రమాలకు ఎంపీడీవో టీవీ కృష్ణకుమారి అధ్యక్షత వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాడుతూ తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలు తరతరాలకు అందాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సంబరాలను



ఘనంగా నిర్వహిస్తోందని తెలిపారు. పల్లె సంస్కృతి, గ్రామీణ కళలు, ప్రజల ఐక్యతను చాటే పండుగ సంక్రాంతి అని పేర్కొన్నారు. ఇలాంటి వేడుకలు నిర్వహించడం ద్వారా యువతకు మన సంప్రదాయాలపై అవగాహన పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో కోలాటం, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. భోగి మంటలు వేసి, బొమ్మల కొలువు ఏర్పాటు చేసి, తెలుగింటి సంస్కృతి ప్రతిరూపాన్ని చూపించారు. ఈ సంబరాల్లో ఎంపిడిఓ టీవి. కృష్ణ కుమారి, పంచాయతీ రాజ్ డిఈ హరనాథ్, డిప్యూటీ ఎంపిడిఓ నాగనంత్, ఏపీవో కోటేశ్వరరావు, ఏపీఎం భరత్, ప్రజాప్రతినిధులు, మహిళలు పాల్గొన్నారు.

## శాసనసభ్యులకు, ఎమ్మెల్సీలకు రుణపడి ఉంటాం : ఆర్ఎంపి (ఐ) పీఎంపీలు

నరసరావుపేట, జనవరి 12 ప్రభా త వార్త : ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యుల గుర్తింపు కోసం రానున్న అసెంబ్లీ సమావేశాల్లో చర్చించేందుకు సుముఖత వ్యక్తం చేసిన శాసనసభ్యులకు, ఎమ్మెల్సీలకు రుణపడి ఉంటామని ఏపీ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ఆర్ఎంపి (ఐ) పిఎంపి213/84 నరసరావుపేట డివిజన్ అధ్యక్షుడు షేక్. బాజీ తెలిపారు. ఈనెల 10వ తేదీన గుంటూరులో నిర్వహించిన గ్రామీణ వైద్యుల మహాసభ విజయవంతమైన సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న వారికి కృతజ్ఞతలు తెలుపుతూ సోమవారం నరసరావుపేటలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో విలేకరుల సమావేశం వారు మాట్లాడారు. ప్రాథమిక వైద్య వృత్తికి గుర్తింపు కోసం 4న్న ఏళ్లు గా ఆర్ఎంపీ, పీఎంపీ వైద్యులు పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈనెల 10వ తేదీన సుమారు 3000 మంది ఆర్ఎంపి, పిఎంపీలతో గుంటూరులో మహాసభ నిర్వహించినట్లు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు టి.డి. జనార్దన్, మాజీ ఎమ్మెల్సీ రాయపాటి శ్రీనివాస్, ఎమ్మెల్సీలు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మర్రి రాజశేఖర్, ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, డాక్టర్ చదలవాడ అరవిందబాబు అతిథులుగా హాజరై రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆర్ఎంపీ, పీ ఎంపీల సమస్య పరిష్కారానికి అసెంబ్లీలో చర్చకు పెడతామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యదర్శి షేక్. సైదా, ట్రెజరర్ సరికొండ అన్నజరాజు, కమ్యూనికేటర్ ఆరేటి నాగేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు సాదినేని వీరాంజనేయులు, ట్రెజరర్ వెంకట్రావు, రూరల్ మండలం అధ్యక్షుడు ఎస్.రాజు, నకరికల్లు మండల అధ్యక్షుడు బాపతు చెన్నారెడ్డితదితరులు పాల్గొన్నారు.

## నూతన మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవం

పిడుగురాళ్ల, జనవరి 12 ప్రభాతవార్త : పిడుగురాళ్ల పట్టణంలో రూ.4.65 కోట్లతో పూర్తి చేసిన నూతన మున్సిపల్ భవనాన్ని సోమవారం మున్సిపల్ శాఖా మంత్రి పి నారాయణ, విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి రవికుమార్, నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణదేవరాయలు





ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం శంకుస్థాపన చేసిన మున్సిపల్ కార్యాలయంను వైసీపీ ప్రభుత్వం పూర్తి చేయలేదన్నారు. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన యేడాదిన్నరలోనే మున్సిపల్ కార్యాలయం పూర్తి చేసిందన్నారు. అలాగే గురజాల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడుపుతున్న శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావును వారు అభినందించారు. పిడుగురాళ్ల పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దారని, పట్టణ ఎంట్రన్స్‌లో ఏర్పాటు చేసిన ఐలవ్ పిడుగురాళ్ల వాటర్ ఫౌంటెన్‌ను వారు ప్రారంభించారు. పట్టణంలోని ఐలాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన నందమూరి తారక రామారావు కాంస్య విగ్రహాన్ని ప్రారంభించడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు మెంబర్ జంగా కృష్ణమూర్తి, జిలాన్ల కలెక్టర్ కృత్తికా శుక్లా, ఆర్డీవో మురళీకృష్ణ, మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వం ప్రజలపై చెత్త పన్ను వేసింది: మంత్రి నారాయణ

పిడుగురాళ్ల, జనవరి 12 ప్రభాతవార్త : గత వైసీపీ ప్రభుత్వ ప్రజలపై చెత్త పన్ను వేసిందని, చెత్త వదిలేసి పోయిందంటూ మంత్రి పి నారాయణ చలోక్తి విసిరారు. సోమవారం పిడుగురాళ్ల పట్టణంలోని పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాల అనంతరం ఆంధ్రబ్యాంకు సెంటర్లో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. గత తెలుగు దేశ ప్రభుత్వం నిర్మాణాలు చేపట్టిన పలు



కార్యక్రమాలను వైసీపీ ప్రభుత్వ సర్వ నాశనం చేసిందని, దీంతో రాష్ట్రం ఎంతో వెనుకబడి ందన్నారు. 2014-2019 మధ్యలో టీడీపీ ప్రారంభించిన రాజధాని పనులతోపాటు పలు అభివృద్ధి కార్యక్రమాలపై వైసీపీ ప్రభుత్వం తప్పుడు ప్రచారాలతో విషం చిప్పిందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలు 11 సీట్లకే పరిమితం చేసి గుణపాఠం చెప్పారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి కార్యక్రమాలతో పాటు రాజధాని నిర్మాణం, పోలవరం ప్రాజెక్ట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నాలుగు లక్షల కోట్లు అప్పులు



చేసి వెళ్లిందని గుర్తు చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వైసీపీ నాయకులకు తెలియదని అన్నారు. ప్రజలు కట్టిన ట్యాక్సులను దారి మళ్లించి రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చే పథకాలను కూడా ఎలా ఉపయోగించుకోవాలో తెలియకపోవడంతో రాష్ట్రానికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ నిధులు తిరిగి వెళ్లాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడుపుతుందన్నారు. గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు నియోజకవర్గం అభివృద్ధికి ఎంతో పాటు పడుతున్నారన్నారు. గురజాల నియోజకవర్గ అభివృద్ధికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందన్నారు.

### కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి: మంత్రి గొట్టిపాటి రవికుమార్

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో దూసుకుపోతుందని విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్‌చార్జి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. సోమవారం పిడుగురాళ్ల పట్టణంలో పలు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం



అధికారంలోకి వచ్చాక ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పథంలో ముందుకు దూసుకుపోతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అరాచకాలతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందన్నారు. అందుకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. గురజాల నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయన్నారు.

**సక్సెస్‌కు కేరాఫ్ ఎన్టీఆర్:** సక్సెక్‌కు కేరాఫ్ అన్న నందమూరి తారక రామారావు అని నరసరావుపేట పార్లమెంట్ సభ్యుడు లావు శ్రీకృష్ణ దేవరాయలు అన్నారు. ఎన్టీఆర్ కాంస్య విగ్రహం ప్రారంభోత్సవం అనంతరం ఆయన మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ విగ్రహం ఆవిష్కరించడం తనకెంతో ఆనందంగా ఉందన్నారు. 1985లో టీడీపీ స్థాపించి 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చిన వ్యక్తి ఎన్టీఆర్ అన్నారు. ఇది దేశంలో ఎవరికీ సాధ్యం కాలేదన్నారు. వైసీపీ ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధిని తుంగలో తొక్కిందన్నారు. దీంతో రాష్ట్రం అప్పుల పాలైందన్నారు. ఇప్పటికీ రాజధానిపై తప్పుడు ప్రచారాలు చేయడం మానుకోవాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కొండమోడు, పేరేచర్ల రోడ్డుకు రూ.100 కోట్లు మంజూరు చేయించామని, పిడుగురాళ్లలోని ఆర్వోబీకి రూ.55 కోట్లు, మెడికల్ కళాశాలకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. పిడుగురాళ్ల మెడికల్ కళాశాలను 100 సీట్లతో త్వరలో ప్రారంభిస్తామన్నారు. పట్టణంలో తాగునీటి సమస్య త్వరలోనే తీరబోతుందన్నారు. తాను ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి రానున్న ఎన్నికలకు పోతామన్నారు.

### రాష్ట్రం విధ్వంస పాలన నుంచి అభివృద్ధి వైపు: ఎమ్మెల్యే యరపతినేని

గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం విధ్వంసం పాలైందని, కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి వైపు పయనిస్తుందని గురజాల శాసనసభ్యుడు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో



పయనిస్తుందన్నారు. సోమవారం పట్టణంలో పూర్తి చేసిన పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం విధ్వంస పాలనలో నడిచిందన్నారు. ప్రజలు తగిన గుణపాఠం చెప్పినప్పటికీ రప్ప రప్ప అంటూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలనుకోవడం వారి మానసిక స్థితికి నిదర్శనమన్నారు. కూటమి పాలనలో వారి అరాచకాలు చెల్లవన్నారు. వైసీపీ అరాచకాలతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేయాలనుకుంటే కూటమీ ప్రభుత్వం అభివృద్ధిలో నడపాలని అనుకుంటుందన్నారు. ఇప్పటికే వాటర్ స్కీంకు రూ.1000 కోట్లు తెచ్చామని, రైల్వే ఫ్లై ఓవర్ మంజూరు చేయించామని, పిడుగురాళ్ల, గురజాల మున్సిపల్ అభివృద్ధికి రూ.6 కోట్లు నిధులు మంజూరు చేయించామన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే కెనాల్ పనులు, ఆఫీస్ భవనాలు పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలాగా అరాచకాలు చేయడం లేదని, మా ధ్యేయం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడుగు జాడల్లో నడవడమేనన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందన్నారు. వైసీపీ అరాచకాలు సాగనివ్వమన్నారు. రానున్న 2029లో కూడా మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందన్నారు.

### నియోజకవర్గానికి కాసు చేసింది తక్కువ.. ప్రచారం ఎక్కువ: టీటీడీ బోర్డు మెంబర్ జంగా

గురజాల వైసీపీ మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి నియోజకవర్గానికి చేసింది తక్కువ.. ప్రచారం ఎక్కువ అని టీటీడీ బోర్డు సభ్యుడు జంగా కృష్ణమూర్తి అన్నారు. అద్దంకి - నార్కెట్‌పల్లి రోడ్డ మంజూరు చేయించింది, పిడుగురాళ్లకు మంచినీటి ప్రాజెక్ట్ తెచ్చింది తానే అంటూ డబ్బాలు కొట్టుకుంటూ ప్రచారం చేసుకున్నారని ఎద్దేవా చేశ్యారు. గురజాల నియోజకవర్గానికి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అద్దంకి - నార్కెట్‌పల్లి రోడ్డు మంజూరు చేయించానని, పిడుగురాళ్లకు గోవిందపురం నుంచి మంచినీటి పథకాన్ని మంజూరు చేయించానని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక మహేష్‌రెడ్డి నియోజకవర్గానికి చేసింది లేకపోగా నిధులను దోచుకున్నారన్నారు. కూటమి ప్రభుత్వ అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలో ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యాన నియోజకవర్గం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల చైర్మన్ కొత్త వెంకట సఉుబ్బారావు, సాగర్ రైట్ కెనాల్ చైర్మన్ పులుకూరి కాంతారావు, టీడీపీ యువనేత యరపతినేని నిఖిల్‌బాబు, నియోజకవర్గ ఇన్‌చార్జి కళ్లం రాజశేఖర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పిల్లి చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వార్త



## జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రక్తదానం

మాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త: జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో బత్తుల బాబురావు పాల్గొని



రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో రక్తం కొరత వల్ల ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. యువత కేవలం వినోదాలకే పరిమితం కాకుండా, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని సామాజిక బాధ్యతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఒకరి రక్తదానం ముగ్గురి ప్రాణాలను కాపాడుతుందన్నారు. ఆరోగ్యవంతులైన ప్రతిఒక్కరూ ఏడాదికి కనీసం రెండుసార్లు రక్తదానం చేయాలని కోరారు. కార్యక్రమంలో ప్రముఖులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

## లోకేష్ కోసం అన్నగా ఇచ్చినమాట నెరవేర్చిన పవన్ కళ్యాణ్

తాడేపల్లి,జనవరి 12,ప్రభాతవార్త : గత నెలలో ఇప్పటం గ్రామ సందర్శనం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలో వడ్డేశ్వరం గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీ వాసులు నిర్మలమ్మ,సాంబయ్యలు తమ కాలనీకి ఇప్పటి వరకు విద్యుత్ సదుపాయం లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఈ



సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయన ఆదేశాల మేరకు నిర్మలమ్మ నివాసానికి విద్యుత్ మీటర్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా,కాలనీ వాసులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడకదారిలో ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా అందించే విధంగా అవసరమైన విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్రమంలో వడ్డేశ్వరం ఎస్టీ కాలనీని సందర్శించిన ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్,జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జీ చిల్లపల్లి శ్రీనివాసరావు,ఎన్డీఏ కూటమి నాయకులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మలమ్మ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి,మంగళగిరి శాసనసభ్యులు,మంత్రి నారా లోకేష్‌కి,స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాలనీవాసులు విద్యుత్ సదుపాయం కల్పించడంతో ఎంతో హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంటిఎంసి జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్,తాడేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,తాడేపల్లి మండల టిడిపి నాయకులు కాట్రగడ్డ మధుసూదన్‌రావు,తాడేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ చంద్,తాడేపల్లి మండల జనసేన పార్టీ యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు,వడ్డేశ్వరం గ్రామ టిడిపి అధ్యక్షులు బాబు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి లక్ష్యంగా జీసస్ గాస్పల్ స్థాపన..

మంగళగిరి, జనవరి 12, ప్రభాతవార్త: జీసస్ గాస్పెల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 12,13,14,15,16, తేదీలలో ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం వరకు, మరల సాయంత్రం 6.గంటల 30 నిమిషాల నుండి రాత్రి పది గంటల వరకు జరుగుతాయని. జీసస్ గాస్పల్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ బిషప్ రావూరి మోషే బాబు తెలిపారు. సోమవారం దైవ సేవకులు రెవరెండ్ బిషప్ మోషే బాబు మీడియాతో మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ శాంతి సువార్త పండుగలు మంగళగిరి తెనాలి బైపాస్ ఫ్లైఓవర్ దిగువన అందె చంటి ఫ్లాట్స్ నందు



సోమవారం నుంచి శుక్రవారం రాత్రి వరకు జరుగుతాయన్నారు.1967లో జీసస్ గాస్పల్ అసోసియేషన్ ను వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ రావూరి దేవదాస్, సుగుణమ్మ, జీసస్ గాస్పెల్ అసోసియేషన్ ను ప్రపంచ శాంతి కోసం స్థాపించారు అని అన్నారు...ప్రపంచంలో శాంతి, సోదరభావం విస్తరించాలనే ప్రధాన లక్ష్యంతో జీసస్ గాస్పల్‌ను స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు. మతాలు, జాతులు, దేశాలకతీతంగా మానవులంతా ప్రేమతో, పరస్పర గౌరవంతో జీవించాలనే సందేశాన్ని జీసస్ గాస్పల్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు..ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ద్వేషాలు, హింసాత్మక ధోరణులు మానవాళికి ముప్పుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో శాంతి, క్షమ, సహనం వంటి మానవీయ విలువలను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ద్వేషాలు, విభేదాలు లేకుండా ప్రపంచమంతా శాంతితో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, జీసస్ గాస్పల్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.దూర ప్రాంతాలను వచ్చే వారందరికీ భోజనం ఏర్పాటు చేయటం జరిగిందని రావూరి పేర్కొన్నారు. రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడతాయి. ప్రత్యేకంగా జేజిఏ క్వయర్ వారిచే సుము సుమధుర గీతములు ఆలపించబడతాయని రావూరి వెల్లడించారు. జీసస్ గాస్పల్ అసోసియేషన్ కన్వీనర్ దైవ సేవకులు నందిగాం వసంతరావు, రావూరి దేవపాల్, సంఘస్తులు ప్రేమతో ఆహ్వానిస్తున్నారు. అందరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## సాంప్రదాయ ఆటల పోటీలు ఆనందదాయకం

నిజాంపట్నం, జనవరి 12, ప్రభాతవార్తః మన పూర్వీకుల నుంచి వస్తున్న సాంప్రదాయ ఆటల పోటీలను నిర్వహించటం ఆనందదాయకమని ఎంపిడిఓ నాగలక్ష్మీ అన్నారు. సోమవారం స్థానిక మండల సమాఖ్య భవనంలో ఇటీవల మహిళలకు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన మహిళలకు ఆమె బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అనేక దశాబ్దాలుగా మహిళలకు ముగ్గుల పోటీలు, మ్యూజికల్ ఛైర్, లెమన్‌స్పూన్, స్కిప్పింగ్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారని వాటిని కొనసాగిస్తూ పోటీలు నిర్వహించటం ఆనందకరమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం మస్తాన్‌రావు, మండల సమైఖ్య ఓబిలు, విఓఎలు, సిసిలు శేషగిరి, గాంధీ, శేషావతారం, బాబూరావు, అకౌంటెంట్ నాగలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 4 అర్జీలు

రేపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:పట్టణంలోని రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ఆర్డీవో ఎన్.రామలక్ష్మి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో



4 అర్జీలు దాఖలయ్యాయి.తన భూమిని సర్వే చేయించాలని భట్టిప్రోలు మండలంలోని ఓలేరు గ్రామానికి చెందిన బి.నాగేశ్వరరావు అర్జీ అందజేశారు.రెవెన్యూ డివిజనల్ కేంద్రమైన రేపల్లె పట్టణంలో విద్యుత్ సబ్ డివిజనల్ కార్యాలయం,విద్యుత్ రెవెన్యూ కార్యాలయం,మోటారు వాహనాల తనిఖీ అధికారి కార్యాలయం ఏర్పాటు చేయించాలని రేపల్లె పట్టణాభివృద్ధి సంఘం కార్యదర్శి సి.వి.మోహనరావు అర్జీ అందజేశారు.అల్లపర్రు రజకపాలెం స్మశానానికి వెళ్ళే రహదారి మార్గాన్ని పునరుద్ధరించాల్సిందిగా నగరం మండలంలోని అల్లపర్రుకు చెందిన పోటుమెరక సుబ్బారావు అర్జీ అందజేశారు.తన భూమిని 22(ఎ) జాబితా నుండి తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని రేపల్లె మండలంలోని గంగడిపాలెంకు చెందిన ఇంకొల్లు సుబ్బారావు అర్జీ సమర్పించారు.సమస్యలను పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని రేపల్లె ఆర్డీవో ఎన్.రామలక్ష్మి స్పష్టం చేశారు.

## మహిళల ప్రతిభ అభినందనీయం:అనగాని శివప్రసాద్

రేపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:సంక్రాంతి సందర్భంగా మహిళలు ముగ్గుల పోటీలో ప్రతిభచూపడం అభినందనీయమని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు అనగాని శివప్రసాద్ సంతృప్తి వ్యక్తం చేశారు.స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ మహిళలలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించేందుకు





ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు.విజేతలకు ప్రథమ బహుమతిగా గ్రైండర్,ద్వితీయ బహుమతిగా రెండు మిక్సీలు,తృతీయ బహుమతిగా మూడు కరెంట్ కుక్కర్లు, కన్సోలేషన్ బహుమతిగా 5 రైస్ కుక్కర్లు, పోటీలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ దోసెల పాన్ పంపిణీ చేశారు.ముగ్గుల పోటీలో ననక తులసీరామ్,నంబూరి పద్మజ,బట్టు భార్గవి,అంకిశెట్టి గీతాంజలి,తోట కార్తీక,సిహెచ్.హారిక,రేష్మా,ఎం.చైత్రహాసిని,పఠాన్ హఫ్సానా,పుష్పావతి,పులిపాక పద్మలత,కాగిత కుమారి విజేతలుగా నిలిచారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ మహిళా ప్రతినిధులు పొన్నూరు గౌరీరామకుమారి,కె.హారిక,తుమ్మల వీణ,ఎం.రాణి,మార్కెట్ యార్డు డైరెక్టర్ అనూరాధ,వైస్ ఛైర్మన్ యలవర్తి లక్ష్మి,విజయవాడ కనకదుర్గమ్మ దేవాలయం కమిటి సభ్యుడు జి.వి.నాగేశ్వరరావు, పంతాని మురళీధరరావు,గుర్రం మురహరిరావు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద: చీఫ్‌విప్ జీ.వీ

వినుకొండ,జనవరి12,ప్రభాతవార్త: భారతదేశ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన స్వామి వివేకానంద ఆశయాలు,ఆలోచనలు యువతీ,యువకులకు ఎంతో ఆచరణీయమని ఏపీ ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు ఉద్ఘాటించారు. అభిల్ కలామ్ థెరిస్సా సేవా సొసైటీ ఆధ్వర్యంలో వివేకానందస్వామి జయంతి పురస్కరించుకొని పట్టణంలోని



ప్రభుత్వ వైద్యశాల ప్రాంగణంలో మెగారక్తదాన శిబిరం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జీ.వీ ముఖ్య అతిథిగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. జీ.వీ మాట్లాడుతూ యువతే దేశానికి దిక్సూచి అన్న వివేకానందుడి స్ఫూర్తితో నేడు సీఎం చంద్రబాబునాయుడు,మంత్రి



నారాలోకేష్,ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు రాష్ట్రాభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారన్నారు. గత వైకాపా ప్రభుత్వంలో రాష్ట్రంలోని యువశక్తి నిర్వీర్యమైందన్నారు. కూటమి ప్రభుత్వం యువతకు మెరుగైన భవిష్యత్ అందించడమే లక్ష్యంగా పని చేస్తుందని తెలిపారు. అభిల్ కలామ్ థెరిస్సా సేవా సొసైటీ ఫౌండర్ చందోలు నాగవాణి ఆధ్వర్యంలో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని చెప్పారు. జమైక నుండి విచ్చేసిన విశిష్ఠ అతిథి చందోలు నాగమల్లేశ్వరరావు మాట్లాడుతూ చందోలు గ్లోబల్ ఫౌండేషన్ ద్వారా ప్రపంచ వ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభిల్ కలామ్ థెరిస్సా సేవా సొసైటీ ఫౌండర్ చందోలు నాగవాణి మాట్లాడుతూ వినుకొండ చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన గర్భిణీ స్త్రీలు,తలసేమియా వ్యాధిగ్రస్తులకు రక్తం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రక్త దాతల కొరకు ఎదురు చూసే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. యువత,రక్తదాతలు ముందుకొచ్చి రక్తదానం చేస్తే ఆపదలో ఉన్న వారికి అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ డాక్టర్.కె.ఎస్.దయానిది,ఆసుపత్రి అభివృద్ధి కమిటి ఛైర్మన్,సొసైటీ ఆర్గనైజర్ జ్యోత్స్న,వైద్యమిత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షులు మాచర్ల బుజ్జి,రాజు,సాగర్, సంతోష్, పల్లవి, ఏసురత్నం,సుకుమార్,సుబ్రహ్మణ్యం,హనుమా తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు

వినుకొండ,జనవరి12,ప్రభాతవార్త: కొండపై వేంచేసి ఉన్న గంగాపార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ పునర్నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. సోమవారం ప్రభుత్వ చీఫ్‌విప్,ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు కొండపై జరుగుతున్న నిర్మాణ పనులు పరిశీలించారు.



దేవాదాయ స్తపతి, ఈవో,ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులతో మాట్లాడి పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. జీ.వీ మాట్లాడుతూ ఈ ఏడాది జూలై 25 తొలి ఏకాదశి పండుగ నాటికి 90శాతం ఆలయ నిర్మాణం పనులు పూర్తి చేసే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. 11 కోట్లతో ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు కూడా త్వరలో చేపట్టడం జరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు,అభివృద్ధి కమిటీ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు



వినుకొండ,జనవరి12,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీ వివేకానంద స్కూల్‌లో సంక్రాంతి సంబరాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. భోగి,మకర సంక్రాంతి,కనుమ పండుగల విశిష్టతను చాటేలా విద్యార్థిని విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాల గురించి విశేషాలు తెలియజేశారు. చిన్నారులకు భోగిపళ్ళు పోశారు. భోగి మంటలు వేశారు.పొంగళ్ళు పొంగించి పశు సంపద విశిష్టతను తెలిపేలా ఆయా కార్యక్రమాలు నిర్వహించారు. సంక్రాంతి పండుగ సంబరాల్లో భాగంగా ఏర్పాటు చేసిన క్రీడా,సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో స్కూల్ యాజమాన్యం సయూద్ రఫీక్ అహ్మద్,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాటుసారా అనుమానిత గ్రామాల్లో ఎక్సైజ్ అధికారుల తనిఖీ

ఈపూరు,జనవరి12,ప్రభాతవార్త: ఈపూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని నాటుసారా అనుమానిత గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు సోమవారం తనిఖీలు చేపట్టారు. ఈపూరు మండలం,బొల్లాపల్లి



మండలంలోని పలు గ్రామాలు,లాలీపురం కూడలి వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నాటుసారా,కల్తీ మద్యం,నకిలీ మద్యం,కల్తీ కల్లు వంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. మద్యం దుకాణాలు ప్రభుత్వ నిబంధనలు తప్పక పాటించాలని చెప్పారు.

## ఉచిత న్యాయం పొందాలి: జడ్జి వెన్నెల

రేపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:అవసరమైన ఉచిత న్యాయం పొందేందుకు ఖైదీలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని మండల న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు,రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి ఎస్.పి.డి.వెన్నెల అన్నారు.సోమవారం రేపల్లె సబ్ జైలును తనిఖీ చేశారు.జైలు పరిసరాలు,ఖైదీల గదులు,ఆహార పదార్థాలు పరిశీలించారు.ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జైలు అధికారి,సిబ్బంది,న్యాయస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం ఆదర్శనీయం

భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 12, ప్రభాతవార్త:నేటి యువతరానికి వివేకానందుని జీవితం ఆదర్శనీయమని ప్రధానోపాధ్యాయుడు చందులూరి రామకోటేశ్వరరావు అన్నారు.సోమవారం మండలంలోని ఐలవరంలో వివేకానంద విద్యా గ్రామీణాభివృద్ధి సంస్థ,సమరసత సేవా ఫౌండేషన్ సంయుక్తంగా శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో వివేకానంద జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా రామకోటేశ్వరరావు మాట్లాడుతూ నేటి యువత దేశానికి వెన్నుముక అని ఇనుప కండరాలు,ఉక్కు నరాలు వజ్ర సంకల్పం కలిగిన యువతతో దేశం అభివృద్ధి చెందుతుందన్నారు.ఉత్తమ వ్యాయామోపాధ్యాయుడు,ప్రతిభాశాలి తుమ్మ శ్రీనివాసరెడ్డికి వివేకానంద పురస్కారం అవార్డును అందజేశారు.ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు జంజనం హేమశంకరరావు,మాజీ జడ్పీటీసి బండారు శ్రీనివాసరావు,సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు,జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ,దీపాల శివప్రసాద్,వామనపల్లి కోటేశ్వరరావు,బి.వి.రమణ,మాచర్ల రంగారావు,చిలుకోటి తాండవకృష్ణ,ధర్మప్రచారక్ చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానందునికి నివాళి

భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 12, ప్రభాతవార్త:మండల కేంద్రమైన భట్టిప్రోలు మినీ ట్యాంక్ బండ్‌పై స్వామి వివేకానందుని జయంతి సంద్భంగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.వివేకానందుని దేశభక్తిని,త్యాగనిరతిని వక్తలు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో చందులూరి రామకోటేశ్వరరావు,వంగర చలమయ్య సిద్ధాంతి,మద్దా లీలామోహనరావు,బండారు శ్రీనివాసరావు,చిన్న దీవి వెంకట ఉమామహేశ్వరరావు,రావూరి సత్యనారాయణ మూర్తి,తూనుగుంట్ల నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి సంబరాల్లో భాగంగా పెదకంచర్లలో నాటకోత్సవాలు

వినుకొండ,జనవరి12,ప్రభాతవార్త: సంక్రాంతి సంబరాల్లో భాగంగా మండలంలోని పెదకంచర్ల గ్రామం నందు పెదకంచర్ల గ్రామీణ కళా పరిషత్ ఆధ్వర్యంలో ఈ నెల 13,14,15,16 తేదిల్లో నాటకోత్సవాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పెదకంచర్ల గ్రామీణ కళా పరిషత్ కార్యవర్గ సభ్యులు,గ్రామపెద్దలు తెలియజేశారు. కార్యక్రమ వివరాలు ఇలా 13వ తేది రాత్రి 7గంటలకు అమృతపూడి దివ్యశ్రీ శిష్యబృందం వినుకొండ వారిచే నృత్యప్రదర్శనలు,8గంటలకు ఉషోదయ కళానికేతన్,కాట్రపాడు వారి మంచిమనసులు నాటిక,9గంటలకు పెదకంచర్ల బాలలకు డ్యాన్స్‌పోటీలు నిర్వహిస్తారు. 14వ తేది రాత్రి 7గంటలకు గుడిపూడి అంకారావు శిష్యబృందం ఏనుగుపాలెం వారిచే కోలాటం,8గంటలకు గోవాడ క్రియేషన్ హైదరాబాద్ వారి అమ్మచెక్కినబొమ్మ నాటిక,9గంటలకు బాలలకు డ్యాన్స్‌పోటీలు ఉంటాయి. 15వ తేది రాత్రి 7గంటలకు కొలకలూరి వారి జనరల్ బోగీలు నాటిక,8గంటలకు ముత్తినేని క్రియేషన్ పెదకంచర్ల వారి పౌరాణిక నాటిక మహావీరకర్ణ,9గంటలకు విజయవాడ వారి మమ్మల్ని బ్రతకనివ్వండి నాటిక,16న గుంటూరు వారి ఇంద్రప్రస్థం,కాకినాడ వారి కన్నీటికి విలువెంత వంటి నాటిక ప్రదర్శనలు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.

## అభివద్ధిపై అసూయతోనే జగన్ దుష్ప్రచారం : ప్రత్తిపాటి

యడ్లపాడు, జనవరి 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీచేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించి తదుపరి గ్రామంలోని శీతలాంబ అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నవితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రభుత్వ



సొమ్ముతో పాటు.. తమ ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు ఎప్పటికీ మరువలేరని, కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే అసూయతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, కూటమి నాయకులతో కలిసి తిమ్మాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలిద్దరూ ప్రభుత్వ నిధులు, గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, పలువురు దాతల సహకారంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇరువురూ రాజముద్రతో ముద్రించిన ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలను స్వయంగా రైతులకు అందచేశారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం ద్వారా జగన్ తన పతనానికి తానే నాంది పలికాడన్నారు. పాసు పుస్తకాల్లోని తప్పులపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రెవెన్యూ యంత్రాంగం వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తుందన్నారు. జగన్ తన ఫొటోతో పాస్ పుస్తకాలు వేసుకుంటే కూటమిప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో వాటిని ముద్రించిందన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించేందుకు దాతలు ముందుకొచ్చారని చెప్పారు. గ్రామస్తులకు అవసరమైన శ్మశాన స్థలాన్ని రూ.25 లక్షలతో కొనుగోలు చేసి, మరో రూ.30 లక్షలతో దాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు అయిన ఆలూరి శ్రీనివాసరావు పేదల ఇళ్ల స్థలాల కోసం 2 ఎకరాలు దానం చేయడానికి ముందుకురావడంపై ప్రత్తిపాటి ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషాన్నిచ్చిందన్నారు. దళితవాడలో వాలీబాల్ కోర్టును కూడా అభివృద్ధి చేశారన్నారు. గ్రామాభివృద్ధికోసం గ్రామస్తులంతా ఐక్యంగా పనిచేయడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ముద్దన సాంబశివరావు, బొడ్డపాటి సాంబశివరావులు తిమ్మాపురంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మనసులు గెలిచారని ప్రత్తిపాటి ప్రశంసించారు. నారా, నందమూరి కుటుంబాలకు తిమ్మాపురం గ్రామం అత్యంత ప్రీతిపాత్రమైనదని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంత్రి లోకేశ్ సతీమణి బ్రాహ్మణిని ఆహ్వానించనున్నట్టు ఆయన తెలిపారు. ..ఐక్యతే అభివృద్ధి పథాన నిలిపింది : ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు ఐక్యత చూస్తే ముచ్చటేస్తోందని, వారందరి సమిష్టి సహకారమే నేడు గ్రామాన్ని అభివృద్ధిపథాన నిలిపిందన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన తెలిపారు. అభివృద్ధిలో తిరుగులేని విధంగా తిమ్మాపురం మారాలని, నియోజవకర్గంతో పాటు జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మద్దిరాల మ్యాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, తేళ్ల సుబ్బారావు, పోపూరి వెంకయ్య, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలినేని శేఖర్, ఎంపీటీసీ రాజేష్, రాజేశ్వరి, సర్పంచి ప్రభావతి, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు అనేకం

యడ్లపాడు, జనవరి 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని సొలస గ్రామంలో సోమవారం బాల్య



వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా అంగన్‌వాడీ సెక్టార్ సూపర్ వైజర్ అరుణ పాల్గొని మాట్లాడుతూ కిశోర బాలికలకు 18సంవత్సరాలు లోపు వివాహము చేయకూడదని, ఈ వయస్సు లోపు వివాహము చేయటం వలన వారికి అవయవాలు సరిగ్గా ఎదగవని, కుటుంబ సభ్యులతో ఎలా నడుచుకోవాలో తెలియదని, కిశోరి బాలికలకు వివాహము చేయటం వలన బరువు తక్కువ పిల్లలు పుడతారని, అబార్షన్స్ అవుతాయని, ఒకసారి తల్లి లేదా బిడ్డ మరణించే ప్రమాదం ఉందని, కావున దీనిని గుర్తించాలన్నారు. కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్, పాస్టర్స్, కిశోరి బాలికల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వివేకానంద జీవితం యువతకు మార్గదర్శకం : శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు

క్రోసూరు( జనవరి 12 ప్రభాతవార్త ) స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా సోమవారం క్రోసూరు మండలం బయ్యవరం గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన వినోదుల నరసింహారావు, స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మిక, తాత్విక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని అన్నారు. యువతలో శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నత ఆలోచనావేత్తగా ఆయనను కొనియాడారు."మేలుకో.. లక్ష్యాన్ని సాధించే వరకు ఆగవద్దు" అనే స్వామి వివేకానంద సూక్తి నేటి



యువతకు శాశ్వత మార్గదర్శకమని, తెలిపారు. యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావం పెంపొందాల్సిన అవసరం ఉందని, దీనికి స్వామి వివేకానంద బోధనలు బలమైన పునాదిగా నిలుస్తాయని చెప్పారు. విద్య, క్రమశిక్షణ, నైతిక విలువలతో కూడిన జీవనమే సమాజ అభివృద్ధికి సరైన మార్గమని స్పష్టంగా పేర్కొన్నారు. మన జాతి నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలనే విషయాన్ని స్వామి వివేకానంద అనేక సందర్భాల్లో చెప్పారని గుర్తు చేశారు. యువత ఉక్కు సంకల్పంతో ముందుకు సాగుతూ దేశాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆకాంక్షించారు.యువత ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, ఆ లక్ష్య సాధన దిశగా నిరంతరం శ్రమించాలని నరసింహారావు పిలుపునిచ్చారు. దేశ నిర్మాణం, జాతి నిర్మాణం కోసం యువత కీలకంగా వ్యవహరించాలని సూచించారు. అందుకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతను అన్ని రంగాల్లో భాగస్వామ్యం చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

అలాగే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువజన శాఖను నిర్వీర్యం చేశాయంటూ ఆవేదన వ్యక్తం చేశారు. యువత అభివృద్ధికి యువజన శాఖను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో సమరత సేవ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధులు కృష్ణమూర్తి, రాజేష్, జాగు శ్రీను, శ్రీ వెంకటేశ్వరా కాన్వెంట్ స్కూల్ డైరెక్టర్ చందు శేషగిరిరావు, కడియం శివబాలకోటేశ్వరావు, దాసరి వెంకటేశ్వరరావు, కడియం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ.

పెదకూరపాడు : మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం అబ్బరాజుపాలెం లో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగులూరి భాను ప్రకాష్ చేతుల మీదుగా పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు అందించే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాగలూరి భాను ప్రకాష్ కుంచనపల్లి కిరణ్ కొండవీటి ప్రసాద్ ఏపూరి సుబ్బారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అవగాహన..లో స్వామివివేకానంద జయంతి

గుంటూరు కల్చరల్,జనవరి 12,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 163వ జయంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో రచయిత్రి,విశ్లేషకులు ఎ.వి.కె.సుజాత మాట్లాడుతూ 39ఏళ్ళ వయస్సులోనే చనిపోయిన స్వామి వివేకానంద తనజ్ఞానంతో యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేసిన మేధావిగా పేరొందారన్నారు.అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ స్వామి వివేకానంద దేశభక్తుడే కాదు,ధ్యానసిద్ధుడు,కర్మయోగే కాదు,కఠోరసాధకుడు కూడా అన్నారు.జయంతి కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపాల్ ముప్పాళ్ళ ప్రసాదరావు,న్యాయవాది అవధానుల హరి,ఇంజనీర్ ఎ.సదాశివమ్ తదితరులు వివేకానంద జీవితంలో సాధించిన విజయాల గురించి తెలియజేశారు.

## "ముందస్తు సంక్రాంతి" సంబరాలు

గుంటూరు కల్చరల్,జనవరి 12,ప్రభాతవార్త : అవగాహన సంస్థ సభ్యులు సంస్థ కార్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు.అవగాహన మనమూ పాడుదాం రండి బృంద సభ్యులు,హాస్యవల్లరి బృంద సభ్యులు ప్రత్యేకంగా తమ పాటలు,పద్యాలు,హాస్య,వ్యంగ్య ,చమత్కారాలు మిమిక్రీతో పండుగను ఆహ్వానిస్తూ కార్యక్రమాలు నిర్వహించారు.సంక్రాంతి వేడుకలు గాయని వి.రాజేశ్వరీ దేవి ప్రారంభిస్తూ తెలుగు లోగిళ్ళలో అతిపెద్ద పండుగగా జరుపుకునే సంక్రాంతి పండుగ సంస్కృతి,సాంప్రదాయాల సమ్మేళనంగా మనముందుకు వస్తుందన్నారు.సినీరంగ విశ్లేషకులు ఏ.అమరాచారి మాట్లాడుతూ సినిమాల్లో సంక్రాంతి పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారన్నారు.సంక్రాంతి పండగ పాటలు,భక్తి పాటలు,జానపద గేయాలు సంస్థ సభ్యులు ఎన్.శారద,ఎం.అనురాధ,గఫూర్,జి.విజయలక్ష్మీ,రాజు,పిఎల్ఎన్ మూర్తి తదితరులు అలరించగా హాస్యప్రియులు సేతు,బసవగుప్తా,నాగేశ్వరరావు,ప్రభాకర్‌లు తమ హాస్య,వ్యంగ్య సంభాలషణలతో అలరించారు.కవులు జమదగ్ని,పింగళి భాగ్యలక్ష్మీ,వి.వి.రావ్‌లు సంక్రాంతి కవితలు ఆలాపించారు.సీనియర్ సిటిజన్స్ నాయకులు సాగర్ కార్యక్రమానికి అధ్యక్షత వహించగా,బిళ్ళా అశోక్ కో-ఆర్డినేటర్‌గా వ్యవహరించారు.

## కోడి పందాలు,జూదం నిషేధం: జిల్లా ఎస్పీ హెచ్చరిక

గుంటూరు క్రైమ్,జనవరి12,ప్రభాతవార్త:గుంటూరు జిల్లాలో కోడి పందాలు, జూదం వంటి చట్ట వ్యతిరేక క్రీడలపై సంపూర్ణ నిషేధం విధించామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.సంప్రదాయం ముసుగులో జీవ హింస లేదా చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచమని, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు, సంక్రాంతి పండుగ సందర్భంగా గుంటూరు జిల్లాలో కోడి పందాలు, పేకాట, గుండాట, మట్కా వంటి జూద క్రీడలు నిర్వహించడం, ఆడటం, ఆడించడం చట్టరీత్యా నేరమని ఎస్పీ తెలియజేశారు.ఇలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.జిల్లా స్థాయి ప్రత్యేక చర్యలు, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై స్థాయి అధికారితో పాటు రెవెన్యూ అధికారులు, మూగజీవాల సంక్షేమ బోర్డు సభ్యులు,ఎన్‌జీవో సంస్థల ప్రతినిధులతో కూడిన ప్రత్యేక నిఘా బృందాలు ఏర్పాటు చేయబడ్డాయన్నారు.ఈ బృందాలు కోడి పందాలు,జూద కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు.సోమవారం ఫిరంగిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని పొనుగుపాడు-గుండాలపాడు మధ్య పొలాల్లో ఏర్పాటు చేస్తున్న కోడి పందేల బరులపై సీఐ రామకృష్ణ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు.ఈ చర్యలో పందేల బరులను ధ్వంసం చేసి, చుట్టుపక్కల ఏర్పాటు చేసిన ఫెన్సింగ్‌ను తొలగించారు.కోడి పందేల నిర్వాహకులను అదుపులోకి తీసుకుని కౌన్సెలింగ్ ఇచ్చినట్టు తెలిపారు. అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పందేల నిర్వహణ కోసం పొలం అందించిన వారిపైనా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ గారి సూచనలు - హెచ్చరికలుకోడి పందాలు,జంతువులతో కూడిన క్రీడలు జీవ హింసకు దారితీసే చట్ట వ్యతిరేక చర్యలు అని, వాటిని ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమని స్పష్టం చేశారు.జూదం, మట్కా వంటి క్రీడల వలన కుటుంబాలు, సమాజం ఆర్థికంగా,నైతికంగా నష్టపోతున్నాయని, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా వాటిని అరికట్టేందుకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు.డ్రోన్ కెమెరాలు, సీసీ కెమెరాలు వంటి ఆధునిక సాంకేతిక పద్ధతులను ఉపయోగించి, గతంలో కోడి పందాలు,జూద కార్యకలాపాలు జరిగిన ప్రదేశాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు.ఎవరైనా కోడి పందాలు నిర్వహించినా, జూద శిబిరాలు ఏర్పాటు చేసినా, పందేల కోసం స్థలాలు అందించినా, కోళ్లకు కత్తులు కట్టినా,వాటిని తయారు చేసినా, సరఫరా చేసినా వారందరిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ఏఎన్‌యు దూరవిద్య పరీక్షలపై 12న సమీక్ష

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి10, ప్రభాతవార్త: ఏఎన్‌యు దూరవిద్య పరీక్షలు ఈనెల 20నుంచి జరుగనున్నాయి. ఈమేరకు దూరవిద్య కేంద్రం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ పరీక్షలకు సంబందించి ఈనెల 11న ఆదివారం పరిక్షా కేంద్రాల ఛీఫ్ సూపరింటెండెంట్‌లతో సమావేశం నిర్వహించాలని అధికారులు భావించారు. కానీ అనివార్య కారణాల వల్ల ఆదివారం జరగాల్సిన సమావేశం సోమవారం జరుగుతుందని దూరవిద్య కేంద్రం డైరెక్టర్ ఆచార్య వంకాయలపాటి వెంకటేశ్వర్లు ప్రభాతవార్తతో తెలిపారు. ఈ సమావేశంలో పరిక్షల నిర్వహణ వంటి అంశాలపై రెక్టార్ ఆచార్య ఆర్.శివరాం ప్రసాద్ ఛీఫ్ సూపరింటెండెంట్‌లకు తగు సూచనలు చేయనున్నారు. ఉదయం 11.గం.లకు దూరవిద్య భవనంలో సమావేశం జరుగుతుంది.

**గత నివేదికల పరిశీలన..!**

దూరవిద్య పరీక్షలకు సంబందించి పరిక్షా కేంద్రాల ఎంపిక, అబ్జర్వర్‌లు, స్క్వాడ్ బృందాల నియామకం వంటి అంశాలపై గత నివేదికలను అందజేయాలని అధికారులు ఆదేశించినట్లు తెలిసింది. గతంలో కొన్ని కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగటంతో ఆ పరిక్షా కేంద్రాన్ని మార్చి మరొక కేంద్రాన్ని ఎంపికచేశారు. ఈ సారి అవకతవకలు జరుగకుండ ముందస్తు జాగ్రత్తలు తీసుకునేందుకు ఆయా అంశాలపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టిసారించాల్సి ఉంది. ఉదాసీన ధోరణిలో ఉంటే వర్సిటీ ప్రతిష్టకు భంగం కలుగనుంది. చాలా యూనివర్సిటీలు దూరవిద్య పరిక్షల నిర్వహణలో కొంత ఇబ్బందులు పడిన సందర్భాలు కనిపిస్తుండగా ఏఎన్‌యు పరిక్షలపై కూడా జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. అదే విధంగా పరిక్షా కేంద్రాలలో విద్యార్థుల కేటాయింపు అంశాలపై వస్తున్న ఆరోపణలకు వర్సిటీ చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు. ఈ అంశాలపై సోమవారం జరిగే సమావేశంలో చర్చ జరుగనుంది తెలిసింది.

## అలరించిన రంగోలి పోటీలు

గుంటూరు కార్పొరేషన్, జనవరి 12 ( ప్రభాత వార్త ) : గుంటూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ స్టేడియంలో జరిగిన సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఇంద్రధనస్సుల అల్లరించిన రంగోలి ( ముగ్గుల ) పోటీలలో ఆసక్తిగా మహిళలు పాల్గొని ప్రతిభ చూపించారు. ముగ్గులు అనేకమందిని ఆకర్షించాయి. అదేవిధంగా శాస్త్రియ నృత్యం.. మ్యూజికల్ నైట్ అనేకమంది యువతను అలరించాయి. ముగ్గుల పోటీల్లో విజేతలకు నగర మేయర్ కోవెలమూడి రవీంద్ర, కమిషనర్ పులి శ్రీనివాసులు, పలువురు కార్పొరేటర్లు బహుమతులు అందించారు.

## నిర్మల ఫార్మసీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవ వేడుకలు

మంగళగిరి, జనవరి 12, ప్రభాతవార్త: నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా, కార్యక్రమ సమన్వయకర్తగా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నరేష్ బాబు వ్యవహరించారు.ఈ సందర్భంగా ముఖ్య వక్తగా హాజరైన డా. యు. స్పందన, డీన్




నిర్మల కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ప్రసంగిస్తూ స్వామి వివేకానంద యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించిన మహానుభావుడు. యువత శారీరక, మానసిక, నైతిక వికాసంతో పాటు సేవా భావనను అలవరచుకుంటేనే దేశం అభివృద్ధి సాధిస్తుంది. కార్యక్రమాల ద్వారా విద్యార్థులు సామాజిక బాధ్యతను గుర్తించి నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి" అని సందేశం ఇచ్చారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేవ్. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డా. బి. పాముల రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో అధ్యాపకులు పి. తేజ శ్రుతి, కె. ప్రియ ప్రశాంతి పాల్గొన్నారు. అలాగే విద్యార్థి సమన్వయకర్తలు సి హెచ్. నాగేశ్వరావు, నివేదిత స్ఫూర్తి, కె. కీర్తి, కె. కరుణాకర్, ఎస్‌కే. ఆస్మా కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి

మాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త: స్థానిక ఆర్అండ్‌బీ బంగ్లా ఎదురుగా ఉన్న స్వామి వివేకానంద విగ్రహం వద్ద వివేకానంద జయంతి వేడుకలు శ్రీరామకృష్ణ సేవాసమితి అధ్యక్షులు మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి హాజరయ్యారు. స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను, ఆధ్యాత్మిక పరిమళాలను ప్రపంచ వ్యాప్తం చేసిన మహనీయుడు అని కొనియాడారు. ఈ సందర్భంగా నిరుపేదలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు గంద్రకోట శివసుందర ప్రసాద్, షేక్ చినలాలుసాహెబ్, ముత్యాల పాపిరెడ్డి, హరిబాబు, ఆర్టీసీ శ్రీనివాసరావు, ఇరువంటి శ్రీనివాసరావు, బి.రామయ్య, కె.శ్రీనివాస్, పి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు

మాచర్ల, జనవరి 12 ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు పట్టణ సీఐ తురక వెంకటరమణ అన్నారు. శివారు ప్రాంతాలైన ఆర్టీసీ గ్యారేజ్, గుంటూరు రోడ్డు వద్ద తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహనాల వేగాన్ని తగ్గించేందుకు రోడ్డు మార్గంలో స్టిక్కరింగ్‌తో కూడిన డ్రమ్ములను ఏర్పాటు చేయించారు. సంక్రాంతి సందర్భంగా ఊర్లకు వెళ్లే వారు తమ ఇంట్లో ఉన్న విలువైన వస్తువులను తమవెంట తీసుకెళ్లడం కానీ, బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవడం కానీ చేయాలని సూచించారు. ఊరికి వెళ్లేటప్పుడు పోలీసు స్టేషన్లో తెలియజేస్తే మీ ఇంటి పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామన్నారు.

## జగన్ దుష్ప్రచారం : ప్రత్తిపాటి

యడ్లపాడు, జనవరి 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీచేసి, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహించి తదుపరి గ్రామంలోని శీతలాంబ అమ్మవారి వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నవితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ప్రత్తిపాటి మాట్లాడుతూ ప్రభుత్వ సొమ్ముతో పాటు.. తమ ఆస్తులకు రక్షణ లేకుండా చేసిన జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనను ప్రజలు ఎప్పటికీ మరువలేరని, కూటమి



ప్రభుత్వంపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ, చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని జీర్ణించుకోలేకే అసూయతో జగన్ దుష్ప్రచారం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నరసరావు పేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, కూటమి నాయకులతో కలిసి తిమ్మాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీలిద్దరూ ప్రభుత్వ నిధులు, గివింగ్ బ్యాక్ టూ సొసైటీ స్వచ్ఛంద సంస్థ, పలువురు దాతల సహకారంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఇరువురూ రాజముద్రతో ముద్రించిన ప్రభుత్వ పట్టాదారు పాసు పుస్తకాలను స్వయంగా రైతులకు అందచేశారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో అభివృద్ధి పనులు ప్రారంభించిన అనంతరం ఇరువురూ విలేకరులతో మాట్లాడారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ తీసుకురావడం ద్వారా జగన్ తన పతనానికి తానే నాంది పలికాడన్నారు. పాసు పుస్తకాల్లోని తప్పులపై రైతులెవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదని, రెవెన్యూ యంత్రాంగం వీలైనంత త్వరగా సమస్య పరిష్కరిస్తుందన్నారు. జగన్ తన ఫొటోతో పాస్ పుస్తకాలు వేసుకుంటే కూటమిప్రభుత్వం ప్రభుత్వ రాజముద్రతో వాటిని ముద్రించిందన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నతపాఠశాల విద్యార్థులకు అవసరమైన క్రీడా సామగ్రిని అందించేందుకు దాతలు ముందుకొచ్చారని చెప్పారు. గ్రామస్తులకు అవసరమైన శ్మశాన స్థలాన్ని రూ.25 లక్షలతో కొనుగోలు చేసి, మరో రూ.30 లక్షలతో దాన్ని అభివృద్ధి చేయనున్నట్టు ప్రత్తిపాటి తెలిపారు. గ్రామస్తులు అయిన ఆలూరి శ్రీనివాసరావు పేదల ఇళ్ల స్థలాల కోసం 2 ఎకరాలు దానం చేయడానికి ముందుకురావడంపై ప్రత్తిపాటి ఆయన్ని ప్రత్యేకంగా అభినందించారు. రూ.5 లక్షలతో ఏర్పాటు చేసిన తాగునీటి పథకాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషాన్నిచ్చిందన్నారు. దళితవాడలో వాలీబాల్ కోర్టును కూడా అభివృద్ధి చేశారన్నారు. గ్రామాభివృద్ధికోసం గ్రామస్తులంతా ఐక్యంగా పనిచేయడం నిజంగా గర్వించాల్సిన విషయమన్నారు. మాజీ ఐఏఎస్ అధికారి ముద్దన సాంబశివరావు, బొడ్డపాటి సాంబశివరావులు తిమ్మాపురంతో పాటు, నియోజకవర్గ అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ ప్రజల మనసులు గెలిచారని ప్రత్తిపాటి ప్రశంసించారు. నారా, నందమూరి కుటుంబాలకు తిమ్మాపురం గ్రామం అత్యంత ప్రీతిపాత్రమైనదని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే గ్రామంలో చేపట్టే అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి మంత్రి లోకేశ్ సతీమణి బ్రాహ్మణిని ఆహ్వానించనున్నట్టు ఆయన తెలిపారు. ..ఐక్యతే అభివృద్ధి పథాన నిలిపింది : ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామాభివృద్ధిలో గ్రామస్తులు ఐక్యత చూస్తే ముచ్చటేస్తోందని, వారందరి సమిష్టి సహకారమే నేడు గ్రామాన్ని అభివృద్ధిపథాన నిలిపిందన్నారు. గ్రామాభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎప్పుడూ ముందే ఉంటానని ఆయన తెలిపారు. అభివృద్ధిలో తిరుగులేని విధంగా తిమ్మాపురం మారాలని, నియోజకవర్గంతో పాటు జిల్లాకే ఆదర్శంగా నిలవాలని ఎంపీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు మద్దిరాల మ్యాని, జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు కామినేని సాయిబాబు, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు కుర్రా రత్తయ్య, తేళ్ల సుబ్బారావు, పోపూరి వెంకయ్య, కందిమల్ల రఘురామారావు, ముద్దన నాగేశ్వరరావు, బ్రహ్మయ్య, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాలినేని శేఖర్, ఎంపీటీసీ రాజేష్, రాజేశ్వరి, సర్పంచి ప్రభావతి, గ్రామ నాయకులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు అనేకం

యడ్లపాడు, జనవరి 12, ప్రభాతవార్త : మండల పరిధిలోని సొలస గ్రామంలో సోమవారం బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిధిగా అంగన్‌వాడీ సెక్టార్ సూపర్ వైజర్ అరుణ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్స్, పాస్టర్స్, కిశోరి బాలికల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## వివేకానందుని జీవితం ఆదర్శనీయం

పెదనందిపాడు 12 (ప్రభాతవార్త) భారతదేశ ఆధ్యాత్మిక ఔన్నత్యాన్ని ప్రపంచ దశ దిశల చాటి చెప్పిన చైతన్య మూర్తి . మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద జీవితం ఆదర్శనీయమని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ గేరా మోహనరావు పేర్కొన్నారు. యువతకు స్ఫూర్తి ప్రదాత, మార్గదర్శి స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా సోమవారం పెదనందిపాడు శాఖా గ్రంథాలయం లో వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రంథాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మోహనరావు మాట్లాడుతూ లేవండి, మేల్కొనండి గమ్యం చేరే వరకు విశ్రమించకండి అంట నాటి యువతలో స్ఫూర్తి నింపిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానందుడు అని, ఆయన ఆశయాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకొని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం వివేకానందుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ నిర్వహకులు డి శివ నాగేశ్వరరావు,ఉపాధ్యాయులు ఎన్ రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

## కాట్రపాడు పీహెచ్సీలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

వట్టిచెరుకూరు, జనవరి 12, ప్రభాతవార్త: మండల పరిధిలోగల కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రాంగణంలో సోమవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ మేదరమెట్ల శివశంకర్ హాజరై సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అన్నారు. సంక్రాంతి పండుగను మన తెలుగు రాష్ట్రాలలో ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా మరియు సంతోషంగా జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని తెలియజేశారు. తెలుగు సాంప్రదాయాలను ప్రతిబింబించేలా మహిళలు ఎంతో అందంగా వేసినా ఈ ముగ్గులను పరిశీలించడం చాలా ఆనందంగా ఉందని పేర్కొన్నారు. వైద్యశాల ప్రాంగణాన్ని రంగు రంగుల ముగ్గులతో, పూలతో అందంగా అలంకరించడంతో పాటు సాంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సంక్రాంతి పండుగ యొక్క సంస్కృతి విశిష్టతను చాటి చెప్పారన్నారు. మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలనే ఉద్దేశంతో ఈ సంబరాలను నిర్వహించడం చాలా అభినందనీయమని వివరించారు. ఈ సంబరాలతో తెలుగు సాంప్రదాయాన్ని భావితరాలకు అందించగలుగుతామని ఇటువంటి వాటిని మనం ఎన్నటికీ మరువకూడదని హితవు పలికారు. ఈ సందర్భంగా ప్రజలకు భోగి, సంక్రాంతి, మరియు కనుమ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.సాంప్రదాయ పద్ధతిలో భోగిమంటలను వెలిగించి భోగిలో సకల కష్టాలు, సకల నష్టాలు తొలగిపోతాయన్నారు. సంక్రాంతి పండుగ వేడుకల్లో భాగంగా పాలు పొంగించడం(పొంగల్) ఎంతో సంప్రదాయబద్ధక వేడుకని సర్పంచ్ తెలిపారు.ఈ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సిబ్బందికి రంగవల్లి(ముగ్గులు) పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఎంతో చురుకుగా, ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన వారికి సర్పంచ్ చేతిలో మీదుగా బహుమతులు అందజేశారు.ఈ వేడుకల్లో డాక్టర్ దివ్యశ్రీ, సిహెచ్ఓ విజయ సుశీల, పిహెచ్ఎన్ లక్ష్మీ కుమారి, ఆప్తమాలజిస్ట్ కె.శ్రీనివాసరావు, ఆరోగ్య పర్యవేక్షకులు ఎం. వెంకటేశ్వరరావు, హెచ్ వి ఎంవి. రత్నప్రియ, ఎంఎల్హెచ్పిలు, ఏఎన్ యంలు, వైద్యశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు ఒక అర్జీ

కాకుమాను జనవరి 12 (ప్రభాత వార్త): స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఒక అర్జీ అందినట్లు తహసిల్దార్ బి. వెంకటస్వామి మీడియాకు తెలిపారు. అర్జీలను పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపి సత్వరమే అర్జీను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు వేగంగా పరిష్కారమే ప్రధాన లక్ష్యం. జిల్లా ఎస్పీ

గుంటూరు క్రైమ్, జనవరి12,ప్రభాతవార్త:జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్‌లో సోమవారం "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహించబడింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ప్రజల నుండి నేరుగా పలు ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారం కోసం తక్షణ ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ పేర్కొన్న ముఖ్యాంశాలు:ప్రజల ఫిర్యాదులకు సంబంధిత పోలీస్ అధికారులు నిర్ణీత సమయంలో స్పందించి, తగిన చట్టపరమైన చర్యలు వేగంగా తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.ఒకసారి వచ్చిన అర్జీలు మళ్లీ పునరావృతం కాకుండా, పూర్తి స్థాయిలో విచారణ జరిపి తుది పరిష్కారం చూపాలని సూచించారు.పోలీస్ శాఖ ప్రజలలో నమ్మకం, భరోసా కల్పించాలంటే, ప్రజా సమస్యల పరిష్కారాన్ని అత్యున్నత ప్రాధాన్యంగా తీసుకోవాలని అన్ని స్థాయి అధికారులను సూచించారు.ప్రజల సమస్యలను వినడానికి, వాటిని సమర్థవంతంగా పరిష్కరించడానికి వేదికను నిరంతరం నిర్వహిస్తామని ఎస్పీ తెలిపారు.కుటుంబ తగాదాలు, ఆస్తి వివాదాలు, ఆర్థిక మరియు వ్యక్తిగత, సామాజిక సమస్యలకు సంబంధించిన పలు అర్జీలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు.ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీస్ స్టేషన్లకు పంపించి, తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్)జి.వి. రమణమూర్తి,మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి,గుంటూరు ట్రాఫిక్ డీఎస్పీ బెల్లం శ్రీనివాసరావు,ఈస్ట్ డీఎస్పీ అబ్దుల్ అజీజ్,శిబిళిళీ సీఐ బిలాలుద్దిన్,ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ సందేశం:ప్రజల సమస్యలను వినడమే కాకుండా, వాటికి తక్షణ పరిష్కారం చూపించడం గుంటూరు జిల్లా పోలీస్ వ్యవస్థ ప్రధాన బాధ్యత. ప్రతి పౌరుడికి పోలీస్ శాఖ అందుబాటులో ఉంటుందని ప్రజలు నమ్మకం కలిగి ఉండాలి.

## వివేకానంద జీవితం యువతకు మార్గదర్శకం : శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు

క్రోసూరు జనవరి 12 ప్రభాతవార్త : స్వామి వివేకానంద జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం, మార్గదర్శకమని శివసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు వినోదుల నరసింహారావు అన్నారు. స్వామి వివేకానంద 163వ జయంతి సందర్భంగా సోమవారం క్రోసూరు మండలం బయ్యవరం గ్రామంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి ఘన



నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మాట్లాడిన వినోదుల నరసింహారావు, స్వామి వివేకానంద భారతదేశ ఆధ్యాత్మిక, తాత్విక వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడని అన్నారు. యువతలో శక్తి, ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని నింపిన మహోన్నత ఆలోచనావేత్తగా ఆయనను కొనియాడారు."మేలుకో.. లక్ష్యాన్ని సాధించే వరకు ఆగవద్దు" అనే స్వామి వివేకానంద సూక్తి నేటి యువతకు శాశ్వత మార్గదర్శకమని, తెలిపారు.యువతలో ఆత్మవిశ్వాసం, దేశభక్తి, సేవాభావం పెంపొందాల్సిన అవసరం ఉందని, దీనికి స్వామి వివేకానంద బోధనలు బలమైన పునాదిగా నిలుస్తాయని చెప్పారు. సమరత సేవ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధులు కృష్ణమూర్తి, రాజేష్, జాగు శ్రీను, శ్రీ వెంకటేశ్వరా కాన్వెంట్ స్కూల్ డైరెక్టర్ చందు శేషగిరిరావు, కడియం శివబాలకోటేశ్వరరావు, దాసరి వెంకటేశ్వరరావు, కడియం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్ల పంపిణీ

పెదకూరపాడు: మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పెదకూరపాడు మండలం అబ్బరాజుపాలెం లో పదవ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మాగులూరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగులూరి భాను ప్రకాష్ చేతుల మీదుగా పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్లు అందించే కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మాగలూరి భాను ప్రకాష్ కుంచనపల్లి కిరణ్ కొండవీటి ప్రసాద్ ఏపూరి సుబ్బారావు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ప్రపంచ శాంతి లక్ష్యంగా జీసస్ గాస్పల్ స్థాపన

మంగళగిరి, జనవరి 12, ప్రభాతవార్త: జీసస్ గాస్పెల్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈనెల 12,13,14,15,16, తేదీలలో ఉదయం 11 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం వరకు, మరల సాయంత్రం 6.గంటల 30 నిమిషాల నుండి రాత్రి పది గంటల వరకు జరుగుతాయని. జీసస్ గాస్పల్ అసోసియేషన్ అధ్యక్షుడు రెవరెండ్ బిషప్ రావూరి మోషే బాబు తెలిపారు. సోమవారం దైవ సేవకులు రెవరెండ్ బిషప్ మోషే బాబు మీడియాతో మాట్లాడుతూ ఐదు రోజులపాటు జరిగే ఈ శాంతి సువార్త పండుగలు మంగళగిరి తెనాలి బైపాస్ ఫ్లైఓవర్ దిగువన అందె చంటి ప్లాట్స్ నందు సోమవారం నుంచి శుక్రవారం రాత్రి వరకు జరుగుతాయన్నారు.1967లో జీసస్ గాస్పల్ అసోసియేషన్ ను వ్యవస్థాపకులు రెవరెండ్ డాక్టర్ రావూరి దేవదాస్, సుగుణమ్మ, జీసస్ గాస్పెల్ అసోసియేషన్ ను ప్రపంచ శాంతి కోసం స్థాపించారు అని అన్నారు...ప్రపంచంలో శాంతి, సోదరభావం విస్తరించాలనే ప్రధాన లక్ష్యంతో జీసస్ గాస్పల్‌ను స్థాపించడం జరిగిందని ఆయన తెలిపారు. మతాలు, జాతులు, దేశాలకతీతంగా మానవులంతా ప్రేమతో, పరస్పర గౌరవంతో జీవించాలనే సందేశాన్ని జీసస్ గాస్పల్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు..ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ద్వేషాలు, హింసాత్మక ధోరణులు మానవాళికి ముప్పుగా మారుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో శాంతి, క్షమ, సహనం వంటి మానవీయ విలువలను మరింత బలపరచాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ద్వేషాలు, విభేదాలు లేకుండా ప్రపంచమంతా శాంతితో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తూ, జీసస్ గాస్పల్ ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నామని ఆయన తెలిపారు.దూర ప్రాంతాలను వచ్చే వారందరికీ భోజనం ఏర్పాటు చేయటం జరిగిందని రావూరి పేర్కొన్నారు. రోగుల కొరకు ప్రత్యేక ప్రార్థనలు చేయబడతాయి. ప్రత్యేకంగా జేజిఏ క్వయర్ వారిచే సుమ సుమధుర గీతములు ఆలపించబడతాయని రావూరి వెల్లడించారు. జీసస్ గాస్పల్ అసోసియేషన్ కన్వీనర్ దైవ సేవకులు నందిగాం వసంతరావు, రావూరి దేవపాల్, సంఘస్తులు ప్రేమతో ఆహ్వానిస్తున్నారు. అందరూ పాల్గొనాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఆర్ఎంలో సంక్రాంతి సంబరాలు

మంగళగిరి, జనవరి 12, ప్రభాతవార్త : ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో సోమవారం సాయంత్రం సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటాయి. విద్యార్థులు, ఉద్యోగులు, ప్రొఫెసర్లు పెద్ద ఎత్తున సంబరాల్లో పాల్గొని పండుగ శోభను ఇనుమడింప జేశారు. యూనివర్సిటీ హెచ్ ఆర్ విభాగం ఆధ్వర్యంలో జరిగిన సంబరాలకు డైరెక్టర్ సామల ఐజక్ జీరార్డ్, అసిస్టెంట్ డైరెక్టర్ శివరంగన్ లు నేతృత్వం వహించారు. ఉద్యోగులకు ఉట్టి కొట్టుడు, పెన్సిల్ గేమ్, స్లైప్ రైటింగ్, చెరకు గడల విన్యాసపు పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన శ్రీపతి ఆంజనేయులు (ఉట్టికొట్టుడు), జ్ఞానేశ్వర్, సహదేవ్, నరేష్ (చె రకు గడ విన్యాసం) సుహారిక, రాధ, సరళ (పెన్సిల్ గేమ్), సందీష్, ప్రణిత్, రవి (బెలూన్ గేమ్)లకు డైరెక్టర్ ఐజక్, శివరణగన్లు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక వ్యాఖ్యాతగా కమ్యూనికేషన్స్ మేనేజర్ వేణుగోపాల్ గంగిశెట్టి వ్యవహరించారు. ఈ పోటీలకు ముందు ఉద్యోగులందరూ కలసి సామూహిక విందు భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య సతీష్ కుమార్, రిజిస్ట్రార్ ప్రేమ్ కుమార్లు ఉద్యోగులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## తమ్ముడు లోకేష్ కోసం అన్నగా ఇచ్చినమాట నెరవేర్చిన పవన్ కళ్యాణ్

### --ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు

తాడేపల్లి,జనవరి 12,ప్రభాతవార్త : గత నెలలో ఇప్పటం గ్రామ సందర్శనం సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలో వడ్డేశ్వరం గ్రామానికి చెందిన ఎస్టీ కాలనీ వాసులు నిర్మలమ్మ,సాంబయ్యలు తమ కాలనీకి ఇప్పటి వరకు విద్యుత్ సదుపాయం లేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు.వెంటనే స్పందించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఆయన ఆదేశాల మేరకు నిర్మలమ్మ నివాసానికి విద్యుత్ మీటర్‌ను ఏర్పాటు చేయడమే కాకుండా,కాలనీ వాసులు మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నడకదారిలో ఆటంకం లేకుండా విద్యుత్ సరఫరా అందించే విధంగా అవసరమైన విద్యుత్ స్థంభాలను ఏర్పాటు చేయడం జరిగింది.ఈ క్రమంలో వడ్డేశ్వరం ఎస్టీ కాలనీని సందర్శించిన ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్,జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు,ఎన్డీఏ కూటమి నాయకులతో కలసి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మలమ్మ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి,మంగళగిరి



శాసనసభ్యులు,మంత్రి నారా లోకేష్‌కి,స్థానిక నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.కాలనీవాసులు విద్యుత్ సదుపాయం కల్పించడంతో ఎంతో హర్షం వ్యక్తం చేశారు.
చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ...ఎన్నికల్లో ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటం గ్రామానికి చెందిన ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటికి స్వయంగా విచ్చేసి,ఆమెను పరామర్శించడమే కాకుండా,ఆమె కుటుంబానికి ఆర్థిక భరోసాని అందించిన విషయం మనకందరికీ తెలిసిందే..అదే, పర్యటనలో భాగంగా మార్గమధ్యలో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను వడ్డేశ్వరం గ్రామానికి చెందిన నిర్మలమ్మ కలసి ఆమె సమస్యను తెలపగా,తక్షణమే స్పందించిన ఆయన,ఆమె సమస్యను పరిష్కరిస్తూ ఇక్కడ నివశిస్తున్న ప్రజల కుటుంబాల్లో వెలుగులు నింపారు. "నారా లోకేష్ పవన్ కళ్యాణ్‌ను ఎప్పుడూ "అన్న" అని ఆత్మీయంగా పలకరిస్తారు.ఆ అన్న-తమ్ముడి అనుబంధానికి నిదర్శనంగానే,తమ్ముడి నియోజకవర్గమైన మంగళగిరికి పవన్ కళ్యాణ్ పర్యటనకు వచ్చిన సందర్భంగా ప్రజలు తమ సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగానే,తమ్ముడి నియోజకవర్గంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉండకూడదన్న సంకల్పంతో సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రజలకు భరోసా కల్పించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,స్థానిక మంగళగిరి శాసనసభ్యులు,మంత్రి నారా లోకేష్ నెరవేరుస్తూ,ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా అభివృద్ధి కార్యక్రమాలతో పాటుగా ఇలాంటి స్వయం సహాయక చర్యలతో ప్రజల సమస్యలను తమదైనశైలిలో పరిష్కరిస్తూ,పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న విధానం ఎంతో గర్వకారణం మరియు నాయకులకు,కార్యకర్తలకు స్ఫూర్తిదాయకం అని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంటిఎంసి జనసేన పార్టీ ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్,తాడేపల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు సామల నాగేశ్వరరావు,తాడేపల్లి మండల టిడిపి నాయకులు కాట్రగడ్డ మధుసూధన్‌రావు,తాడేపల్లి మండల జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి లాల్ చంద్,తాడేపల్లి మండల జనసేన పార్టీ యువజన అధ్యక్షులు తిరుమలశెట్టి నరసింహారావు,వడ్డేశ్వరం గ్రామ టిడిపి అధ్యక్షులు బాబు,ఎన్డీఏ కూటమి నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి:ఎంవిఐ ప్రసన్నకుమారి

రేపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:బస్సులను నడిపేటప్పుడు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని బాపట్ల జిల్లా ఎంవిఐ ప్రసన్నకుమారి చెప్పారు.సోమవారం రేపల్లె ఆర్టీసీ డిపోలో రహదారి భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ నైపుణ్యంతో డ్రైవింగ్ చేసి ప్రయాణికుల మన్ననలను పొందాలని సూచించారు.మెడికల్ ఆఫీసర్ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ బస్సు ప్రమాదం జరిగితే సిపిఆర్,ఫస్ట్ ఎయిడ్ చేసే ప్రక్రియ గురించి డ్రైవర్లకు వివరించారు.రేపల్లె ఆర్టీసీ డిపో మేనేజరు ఎం.వి.రమణ మాట్లాడుతూ గత సంవత్సరం ఏప్రిల్ 1వ తేదీ నుంచి రేపల్లె డిపో బస్సులకు సంబంధించి ఎటువంటి ప్రమాదాలు జరగలేదని తెలిపారు.చాకచక్యంగా డ్రైవర్లు బస్సులను నడుపుతున్నందున ప్రయాణీకులు సురక్షితంగా ప్రయాణం చేస్తున్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌ఛార్జి నందీశ్వరరావు,గ్యారేజీ ఇన్‌ఛార్జి కొల్లూరు శ్రీను, ఆర్టీసీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 15న పట్టణ ఆదర్శవేదిక ముగ్గుల పోటీలు

రేపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:రేపల్లె పట్టణ ఆదర్శ వేదిక ఆధ్వర్యంలో 16వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం మధ్యాహ్నం 1 గంట నుంచి పిల్లలకు ఆటల పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి యడ్లపల్లి కిషోర్‌బాబు సోమవారం తెలిపారు.ముగ్గుతో వేసే ముగ్గులకు మాత్రమే ప్రాధాన్యతనిస్తామని ఆయన చెప్పారు.పోటీలలో పాల్గొనేవారే ముగ్గులకు అవసరమైన సామగ్రిని తెచ్చుకోవాలన్నారు.విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన చెప్పారు.వృద్ధులకు వికలాంగులకు దుప్పట్లు పంపిణీ,పదో తరగతి విద్యార్థులకు ప్యాడ్,పరీక్షకు సంబంధించిన కిట్ పంపిణీ,వేసవి చలివేంద్రం ఏర్పాటు,సామాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం తదితర కార్యక్రమాలను పట్టణ ఆదర్శ వేదిక నిర్వహిస్తున్నదని ఆయన వివరించారు.దాతల సహకారంతో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు పద్మశాలీయ యువజన సంఘం ఆధ్వర్యాన ముగ్గుల పోటీలు

భట్టిప్రోలు(రేపల్లె), జనవరి 12, ప్రభాతవార్త:భట్టిప్రోలు కుమ్మరగుంట వారి వీధిలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు 16వ వార్డు పద్మశాలీయ యువజన సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు జరుగుతాయని పంచాయతీ సభ్యుడు వంగర వీరయ్య చెప్పారు.సోమవారం ఆయన మాట్లాడుతూ విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.3 వేలు,ద్వితీయ బహుమతిగా రూ.2 వేలు,తృతీయ బహుమతిగా రూ.1000 అందజేస్తామని తెలిపారు.పూర్తి వివరాలకు కౌతరపు శ్రీనివాసరావు,వంగర వీరయ్య(9848927037)లను సంప్రదించాలని ఆయన కోరారు.

## సంక్రాంతితో ప్రజలకు సంతోషం

రేపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:సంక్రాంతి పర్వదినం అందరికీ సుఖసంతోషాలనివ్వాలని రేపల్లె ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.సుచిత్ర అన్నారు.సోమవారం పట్టణంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సంక్రాంతి సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పంటల దిగుబడులతో సంతృప్తికరంగా ఉండటం,చెడుపై మంచికి విజయం,ఉత్తరాయణ పుణ్యకాలం ప్రారంభం కావడం వంటి శుభపరిణామాలు ప్రజలకు మేలు చేస్తాయన్నారు.అనాదిగా సంక్రాంతి అంటేనే హరిదాసు సంకీర్తనలు,గోదాదేవి కళ్యాణం,సాంస్కృతిక కార్యక్రమాలు,పండి వంటలు తయారు చేసుకోవడం గుర్తుకు వస్తుందని ఆమె వివరించారు.బొమ్మల కొలువు ఏర్పాటు చేశారు.భోగి మంటలు వేశారు.రంగు రంగుల ముగ్గులను వేశారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు,పిల్లలు,తల్లులుఐసిడిఎస్ ప్రాజెక్టు సిబ్బంది పాల్గొన్నారు.,

## రెవెన్యూ క్లినిక్‌తో సమస్యలకు పరిష్కారం

రేపల్లె, జనవరి 12, ప్రభాతవార్త:భూసంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని రేపల్లె మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు అన్నారు.సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ క్లినిక్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రెవెన్యూ క్లినిక్ కార్యక్రమం ఏర్పాటు చేసిందని చెప్పారు.ప్రజల నుంచి అర్జీలను పరిశీలించి పారదర్శకంగా పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే సర్వసభ్య సమావేశం

నగరం,జనవరి12,ప్రభాతవార్త: నగరం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో 13వ తేదిన సర్వసభ్య సమావేశం నిర్వహింస్తున్నట్లు ఎంపీడీవో బొర్రా శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నిశాఖల అధికారులు ,సర్పంచులు ,ఎంపీటీసీ నెంబర్లు ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరుకావాలని కోరారు.

## త్రాగునీరు అందక అల్లాడుతున్నము కనికరించండి
### వేడుకున్న చెరుకుపల్లి కాలనీవాసులు

చెరుకుపల్లి, జనవరి 12, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చెరుకుపల్లి శివారు చెన్నకేశవ నగర్ లో గత 15 రోజులుగా మంచినీటి సరఫరా సరిగా లేక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు సోమవారం తాసిల్దార్ సిహెచ్ పద్మావతికి, ఎంపీడీవో షేక్ మహబూబ్ సభానికి అర్జీ ద్వారా ఫిర్యాదు చేశారు. కాలనీ ఏర్పడి 18 సంవత్సరాలు అవుతున్న నేటికీ మంచినీటి సమస్య తమను వెంటాడుతూ ఉందని కాలనీవాసులు వాపోయారు. వేసవికాలం వస్తే కాలనీలో ఇల్లు వదిలేసి గ్రామంలోకి వలస



వెళ్లాల్సి వస్తుందని, కొందరైతే మంచినీటి ఎద్దడికి తట్టుకోలేక ఇప్పటికే ఇల్లు కూడా అమ్మేశారని వాపోయారు. ముఖ్యంగా మంచి నీటిని వదిలే ఆపరేటర్లు నిరక్ష్యంగా వ్యవహరించడం సమస్యకు మరో ముఖ్య కారణం అవుతుంది అన్నారు. వీలు సరిగ్గా తిప్పకపోవడం, సమయపాలన పాటించకపోవడం ,పైపులైను ఎక్కడన్నా డ్యామేజ్ అయితే తక్షణమే అధికారులు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం ప్రస్తుత మంచినీటి సరఫరా సమస్యకు ప్రధాన కారణాలుగా వారు అధికారులు దృష్టికి తీసుకువెళ్లారు. వేసవి ప్రారంభం కాకముందే సమస్య ఈ విధంగా ఉంటే వేసవి కాలం లో తమ పరిస్థితి ఏమిటి అని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు జలజీవన్ పథకం ద్వారా మంచినీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్న తమకు ఆ ఫలాలు అందడం లేదన్నారు. సమస్యను శాశ్వతంగా పరిష్కరించకపోతే తాము తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని కాలనీవాసులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

## భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సారె సమర్పణ

పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త: స్వర్ణపురి పట్టణంలో వేంచేసియున్న శ్రీ సుందరవల్లీ రాజ్యలక్ష్మీ సమేత సాక్షి శ్రీ భావనారాయణస్వామివారి దేవాలయంలో సోమవారం శ్రీ గోదాదేవి అమ్మవారికి భక్తులు సారె సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. ధనుర్మాసోత్సవాలలో భాగంగా 28వ రోజు భక్తులు పెద్ద ఎత్తున పట్టణంలో అమ్మవారికి గ్రామోత్సవం ద్వారా సారె తెచ్చి సమర్పించి మొక్కులు



తీర్చుకున్నారు. శ్రీ గోదాదేవి అమ్మవారికి సారె సమర్పించడం ద్వారా సుఖాలు, సుభాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందులో భాగంగానే స్వర్ణపురి పట్టణంలోని మహిళలు పెద్ద ఎత్తున సారె తెచ్చి అమ్మవారికి సమర్పించారు. దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేకాభిషేకాలు, విశేషార్చనలు నిర్వహించారు. తిరుప్పావై పాశురాలను పఠించారు. భక్తులకు పెద్ద ఎత్తున తీర్ధ ప్రసాద గోష్ఠి జరిగింది. పెద్ద ఎత్తున మహిళలు హాజరుకావడంతో దేవాలయంలో ఆధ్యాత్మిక శోభ ఉట్టిపడింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ధర్మకర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గుర్నాధరావు, గుడివాడ పవన్, ఆకురాతి అనూరాధ తదితరులు ఏర్పాట్లు చేశారు. అర్చకస్వాములు గోవర్ధనం రామకృష్ణ, గౌతమ్ తదితరులు పూజాధికార్యక్రమాలు నిర్వహించారు.

## వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శం

చేబ్రోలు(పొన్నూరు), జనవరి 12,ప్రభాతవార్త: స్వామి వివేకానందుని జీవితం నేటి యువతకు ఆదర్శమని చేబ్రోలు ఆర్‌విఐటి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్‌వి కృష్ణయ్య అన్నారు. మండల కేంద్రమైన చేబ్రోలులోని ఇర్‌విఐటి కళాశాలలో సోమవారం స్వామివివేకానందుని జయంతి వేడుకలను



ఘనంగా నిర్వహించారు. భారతీయ ధర్మాన్ని, భారతీయ సంస్కృతిని ప్రపంచానికి తెలియజెప్పిన ఏకైక మహా మనీషి స్వామి వివేకానందుడని చెప్పారు. నేటి యువత వివేకానందుని ఆశయాలను ముందుకు తీసుకెళ్ళేందుకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వివేకానందుని జన్మదినోత్సవాన్ని జాతీయ యువజన దినోత్సవంగా నిర్వహించడం హర్షించదగ్గ విషయమన్నారు. తొలుత స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.మల్లికార్జునరావు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదలకు-నిరుపేదలకు సేవ చేయడమే భగవత్‌సేవ

పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త: పేదలకు, నిరుపేదలకు సేవ చేయడమే భగవత్ తత్వమని నమ్మి ఆయా వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయుడు స్వామి వివేకానందుడని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ బాజిసాహెబ్ అన్నారు. నిడుబ్రోలు వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వివేకానందుని జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ బాజిసాహెబ్ మాట్లాడుతూ చికాగో సర్వమత సభలో భారతదేశ ఆధ్యాత్మికతను ప్రపంచానికి చాటి చెప్పారన్నారు. రామకృష్ణ మిషన్‌ను స్థాపించి యుతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. దేశభక్తిని, ఆత్మ విశ్వాసాన్ని ప్రోత్సహించారన్నారు. భారతీయ సంస్కృతి, వేదాంతం, యోగాలను ప్రపంచానికి పరిచయం చేశారన్నారు. కేవలం పుస్తక పరిజ్ఞానం కాకుండా, వ్యక్తిత్వ వికాసం, ఆత్మవిశ్వాసం,స్వతంత్ర ఆలోచనలే నిజమైన విద్యాలక్ష్యమన్నారు. యువతలో దేశభక్తిని, ఆత్మగౌరవాన్ని పెంపొందించి ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారన్నారు. తొలుత స్వామి వివేకానందుని నిలువెత్తు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు గండు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫైకస్ పార్క్ సందర్శనకు సిద్ధం:మంత్రి నాదెండ్ల

తెనాలి మున్సిపాలిటీ జనవరి12(ప్రభాతవార్త): పట్టణంలోని ఐతానగర్ వీఎస్ఆర్ కాలేజీ సమీపాన, పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన, ఫైకస్ పార్కుని స్థానిక శాసనసభ్యులు,రాష్ట్ర ఆహార



పౌరసరఫరాల శాఖమంత్రి నాదెండ్ల మనోహర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.చెప్పిన మాట ప్రకారం జనవరి సంక్రాంతి పండుగ కల్లా ప్రజలకు అందుబాటులోకి తీసుకు వస్తాం అన్న హామీని నిలబెట్టుకున్నామని,ఈ పార్కు తెనాలి పట్టణంలో ఒక అద్భుతమైన పార్కుగా నిలిచిపోతుందని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు.ఈ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని నాలుగు రోజులపాటు ప్రజలకు పార్కులోనికి సందర్శించడానికి అనుమతించడం జరుగుతుందని,తిరిగి పనులు మొత్తం పూర్తయ్యాక అధికారికంగా ప్రారంభోత్సవం నిర్వహిస్తామన్నారు. మంత్రి నాదెండ్ల వెంట పురపాలక సంఘ అధికారులు పాల్గొన్నారు.

## హిందూసమ్మేళనం మహాసభ వేడుకలు ప్రారంభం

తెనాలి టౌన్ జనవరి12(ప్రభాతవార్త): హిందూ సమ్మేళనం, మహాసభ వేడుకలు పట్టణంలోని, చెంచుపేట పద్మావతి కళ్యాణ మండపంలో, సోమవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పట్టణం మరియు సమీప గ్రామాల నుండి పెద్దఎత్తున హిందూ బంధువు లందరూ హాజరైయ్యారు. పద్మావతి కల్యాణ మండపం ప్రాంగణంలో హిందూ సమ్మేళనం,కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామీజీ వేంచేసి అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా గణపతి సచ్చిదానంద స్వామీజీ మాట్లాడుతూ తెనాలి ప్రాంతంలో నీ ప్రజలకు భక్తి భావం సేవా భావం లలో ప్రథమంగా ఉంటారని ఎక్కడి జరిగే ఆధ్యాత్మిక కార్యక్రమాలను ప్రజలు భాగస్వాములు అవుతారని సుమారు పది సంవత్సరముల క్రితం ఎక్కడ జరిగిన హనుమాన్ చాలీసా పారాయణ సుమారు రెండు లక్షల మందితో నిర్వహించటం ఆ కార్యక్రమం గిన్నిస్ బుక్ లో కూడా ఎక్కటం అనేది నాకు చాలా ఆనందంగా ఉందని అలాగే పట్టణంలో ఎప్పుడూ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు వచ్చిన నాకు ఆ విషయం అంతర్లీనంగా గుర్తింపు పోతుందని ఈ సందర్భంగా ఈ ప్రాంత ప్రజలు రైతులు పాడిపంటలతో అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు.అలానే మరో విశిష్ట వ్యక్తి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ మూడు రాష్ట్రాల ప్రచారక్ భరత్ కుమార్ జి హిందూ సమాజానికి మార్గదర్శనం చేశారు.ముందుగా వివిధ సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటుచేశారు.సమ్మేళనం అనంతరం విచ్చేసిన భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు.

## బ్యాంక్‌లో చోరీయత్నం, రెచ్చిపోతున్న దొంగలు

తెనాలి మున్సిపాలిటీ జనవరి12(ప్రభాతవార్త): పట్టణంలో వరుస చోరీలతో దొంగలు రెచ్చిపోతున్నారు. ఆదివారం అర్ధరాత్రి నుండి తెల్లవారుజాము వరకు పట్టణంలో పలు దుకాణాల్లో చోరీలతో దొంగలు స్వైర విహారం చేశారు. పట్టణం మొత్తం మీద సుమారుగా ఐదు నుండి ఆరు ప్రాంతాల్లో దొంగలు దోపిడీకి పాల్పడ్డారు. మారిసు పేటలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ తాళాలు పగలగొట్టి చోరీ ప్రయత్నం చేయగా,ఎటువంటి నగదు లభ్యం కాకపోవటంతో వెనుదురిగారు. అలాగే చెంచుపేట గంగానమ్మపేట ప్రాంతాల్లోని మద్యం దుకాణాల్లో దొంగతనానికి పాల్పడ్డారు.అంతేకాకుండా బాలాజీరావు పేటలోని రెండు దుకాణాల్లోనూ మరియు ఆటోనగర్ లోని మరొక రెండు దుకాణాల్లోనూ చోరీయత్నానికి పాల్పడ్డారు. వరుస చోరీలతో ఒకేరోజు రాత్రి పట్టణంలో ఆరు దుకాణాల్లో మరియు బ్యాంక్ లో దొంగతనానికి పాల్పడిన విధానాన్ని చూసి ప్రజలు దుకాణదారులు భయాందోళనకు గురవుతున్నారు.వరుస దొంగతనాలతో పోలీసులు అప్రమత్తమై నిందితులను గుర్తించే పనిలోపడ్డారు.

## మున్సిపల్ కార్యాలయంలో గ్రీవెన్స్

తెనాలి మున్సిపాలిటీ జనవరి12(ప్రభాతవార్త): ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పిజిఆర్ఎస్)లో మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.స్వీకరించిన అర్జీలను సంబంధిత విభాగాధిపతులకు తగిన చర్యలు తీసుకోవలసిందిగా పంపించారు.టౌన్ ప్లానింగ్ విభాగము,అమరావతి ఫ్లాట్స్ చెంచుపేట నందు ప్రహరీ గోడను తొలగించవలసినదిగా వచ్చిన అర్జీ,పబ్లిక్ హెల్త్ విభాగము,సుల్తానాబాద్ నందు ఆలపాటినగర్ లో ఇంటి పక్కన ఉన్న పిచ్చి మొక్కలను తొలగించవలసినదిగా వచ్చిన అర్జీ. అనంతరం మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ఏసుబాబు మాట్లాడుతూ గ్రీవెన్స్ లో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

## సూర్య శిల్పశాలచే ఎన్.టి.రామారావు ఫైబర్ విగ్రహాల తయారీ

తెనాలి టౌన్ జనవరి12(ప్రభాతవార్త): విశ్వవిఖ్యాతనటసార్వభౌముడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,పద్మశ్రీ, దివంగత ఎన్.టి.రామారావు 30వ వర్ధంతి సందర్భంగా,జనవరి 18వ తేదీన,కుప్పం,నంద్యాల, పామూరు,సంతమావులూరు మండలం కుప్పరం,పల్నాడు జిల్లా బుచ్చయ్యపాలెం, సత్తెనపల్లి మండలం ప్రాంతాలలో ప్రతిష్టించేందుకు, ఎన్.టి.ఆర్ ఫైబర్ గ్లాస్ విగ్రహాలను తరలించెందుకు, సోమవారం ఏర్పాట్లు చేసిన,పట్టణానికి చెందిన ప్రముఖ విగ్రహాల తయారీ సంస్థ సూర్య శిల్ప శాల యాజమాన్యం. ఎన్.టి.ఆర్ విగ్రహాలు తయారు చేయడంలో తమ సంస్థకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ఆ గుర్తింపు ద్వారానే ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా అట్లాంటా, సింగపూర్, అమెరికా, ఆస్ట్రేలియా, జర్మనీ, కెనడా వంటి ఇతర దేశాలకు కూడా తమ సంస్థ నుంచి ఎన్.టి.ఆర్ విగ్రహాలు పంపించినట్లు శిల్పులు ఆంధ్రశ్రీ,కళారత్న కాటూరి వెంకటేశ్వరరావు,మరియు ఆయన తనయుడు రవిచంద్ర మీడియాకు తెలిపారు.

## సంక్రాంతి వేడుకలకు అతిథిగా గణపతి సచ్చిదానంద స్వామీజీ

తెనాలి టౌన్ జనవరి12(ప్రభాతవార్త):మండల గ్రామమైన పెదరావూరు లోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానం నందు సంక్రాంతి వేడుకలకు ముఖ్య అతిథిగా దత్తపీఠాధిపతి శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానాథ స్వామీజీ విచ్చేశారు.ఈసందర్భంగా విచ్చేసిన భక్తులకు ఆధ్యాత్మిక ప్రసంగం నిర్వహించారు. ఈసందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ,తెనాలి అంటే గిన్నిస్ బుక్ రివార్డ్ గుర్తుకు వస్తుంది.పల్లెలు పట్టణాల నుంచి లక్ష ముప్పయిమంది తో పారాయణం చెప్పటం గొప్ప విషయం.తెనాలి ప్రాంత వాసులు అందరూ ఈ కార్యక్రమానికి సహకరించటమే కాక తోడ్పాటు అందించారు. మరిచిపోలేని ఘటన నేను ఎక్కడికి వెళ్లినా తెనాలి ప్రస్తావన తీసుకువస్తాను. అందుకు గుర్తుగా ఆలయం కట్టలనీ సంకల్పంతో కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాను దాతలు స్థలం ఇచ్చారు ఆలయం కట్టాలని ముందుగా ఆంజనేయ స్వామి వారి విగ్రహం ఏర్పాటు చేశాము .ప్రజల కోసం ముందు ఆలయం తరువాత వైద్యశాల సేవలు ప్రజలకు అందజేయాలి అన్నదే మా సంకల్పం.పాడి పంటలతో ,ఈ ప్రాంతం సుభిక్షంగా ఉండాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.హనుమంతుడు కృప ఆశీర్వాదం ప్రతి ఒక్కరికి అందాలని ఆశీస్సులు అందించారు.

## కొణిజేటి రోశయ్య సతీమణి శివలక్ష్మి కన్నుమూత

తెనాలి టౌన్ జనవరి12(ప్రభాతవార్త): ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మాజీ గవర్నర్, దివంగత,కొణిజేటి రోశయ్య సతీమణి, కొణిజేటి శివలక్ష్మి (86)సోమవారం తెల్లవారుజామున



తుదిశ్వాస విడిచారు.గత కొంతకాలంగా వృద్ధాప్య సమస్యలతో బాధపడుతున్న ఆమె, హైదరాబాద్ అమీర్‌పేటలోని తన నివాసంలో మరణించారు. నిరాడంబరతకు మారుపేరుగా నిలిచిన శివలక్ష్మి, రోశయ్య రాజకీయ ప్రస్థానంలో వెన్నంటి ఉండి కుటుంబ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు.2021లో రోశయ్య మరణించిన తర్వాత ఆమె తన కుటుంబ సభ్యులతో కలిసి ఉంటున్నారు. అయితే కొనిజేటి రోశయ్య పెద్ద కుమారుడు కొణిజేటి వెంకట సుబ్బారావు తెనాలి పట్టణంలోనే స్థిర నివాసం ఏర్పరచుకొని ఇక్కడే వ్యాపారం చేస్తున్న సందర్భంలో తెనాలి పట్టణం అన్న అలాగే తెనాలి సమీపాన ఉన్న వేమూరు గ్రామం అన్న దివంగత కొనితే గాని ఆయన సతీమణి శివలక్ష్మికి గాని ఎంతో అభిమానం అని అలాగే పట్టణంలో వారి బంధువులు కూడా చాలామంది నివసించే వారిని పట్టణంలోని భారీ పేటలో నివసించేదని,ఆ రకంగా తెనాలి పట్టణంతో ఆ దంపతులిద్దరికీ విడదీయరాన్ని అనుబంధం ఏర్పడిందని ఆయన సన్నిహితులు, అభిమానులు తెలియజేశారు. శివలక్ష్మి మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కోడిపందేల నిర్వాహకులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తాం:డిఎస్పీ జనార్ధనరావు

కొల్లిపర, జనవరి 12, ప్రభాతవార్త:సంక్రాంతి సందర్భంగా పేకాట,కోడిపందేలు,గుండాట తదితర జూద క్రీడలు నిర్వహించే వారిపై పాల్గొనేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెనాలి డిఎస్పీ బి.జనార్ధనరావు స్పష్టం చేశారు.గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జందాల్ ఆదేశాల ప్రకారం సోమవారం కొల్లిపర పోలీస్ స్టేషన్‌ను తెనాలి డిఎస్పీ జనార్ధనరావు వార్షిక తనిఖీ చేశారు. తెనాలి రూరల్ సిఐ నాయబ్ రసూల్,కొల్లిపర ఎస్ఐ ప్రసాద్,పోలీస్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.కేసుల పరిష్కారంపై సమీక్షించి తగిన సూచనలిచ్చారు.స్టేషన్ పరిసరాలు,వివిధ రిజిస్టర్లు,కేసు డైరీస్,సిసిటిఎన్ఎస్ అప్‌డేషన్,పెండింగ్ కేసులు,రికార్డుల పరిశీలన,సిబ్బంది పనితీరును గమనించారు.ఈ సందర్భంగా డిస్పీ జనార్ధనరావు మాట్లాడుతూ చట్ట నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.హైకోర్టు తీర్పు ప్రకారం గ్యాంబ్లింగ్,కోడిపందేలను అనుమతించేది లేదన్నారు.తహశీల్దార్,ఎస్ఐ,జంతు సంరక్షణ కోసం పనిచేసే ఎన్జీఓ ప్రతినిధితో కలిసి ఒక టీమ్ ఏర్పాటు చేస్తున్నామని ఆయన వివరించారు.ఈ టీమ్ నిరంతరం మండలంలో పర్యటిస్తూ చట్టవ్యతిరేక కార్యకలాపాలు జరుగుతుంటే ఫొటోలు,వీడియోలు తీసి ఉన్నతాధికారులకు పంపుతారని ఆయన చెప్పారు.పందేల నిర్వాహకులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామన్నారు.కేసులను బైండోవర్ చేస్తామని తెలిపారు.గత సంవత్సరం సంక్రాంతి సందర్భంగా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినవారిని మండల రెవెన్యూ అధికారి ఎదుట ప్రవేశపెట్టి బైండోవర్ చేయిస్తున్నట్లు పేర్కొన్నారు.కోడిపందేలకు కత్తులు కట్టేవారిపై చర్యలు తీసుకుంటామని జనార్ధనరావు చెప్పారు.హైకోర్టు ఆదేశాలను ప్రజలకు తెలిసే విధంగా గ్రామాలలో మైకు ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.సాంప్రదాయ పద్ధతిలో సంక్రాంతి పర్వదినాన్ని జరుపుకోవాలని పొరపాట్లు చేసి కేసులలో ఇరుక్కోవద్దని డిఎస్పీ జనార్ధనరావు కోరారు.ప్రజల భద్రత, ప్రజా సమస్యల పరిష్కారంలో గుంటూరు జిల్లా పోలీసులు ఎల్లప్పుడూ ముందంజలోనే ఉన్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో తెనాలి రూరల్ సిఐ నాయబ్ రసూల్,కొల్లిపర ఎస్ఐ ఎన్ఎస్. ప్రసాద్,కొల్లిపర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

వేమూరు జనవరి 12 (ప్రభాతవార్త) : వేమూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ యల్లమాటి మోహనరావు అధ్యక్షతన రోశయ్య మీటింగ్ హాల్లో సాదాసీదాగా జరిగింది. సమావేశానికి పలువురు అధికారులు, ఎంపీటీసీలు గైర్హాజరయ్యారు. సాదా సీదాగా జరిగిన సమావేశంలో అధికారులు తమ శాఖల పనితీరును సమావేశంలో వివరించారు. విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు ఎంపీడీవో రవికుమార్, తహశీల్దార్ సుశీల, వైస్ ఎంపీపీ శివపార్వతి, కో ఆప్షన్ సభ్యులు షేక్ బషీర్, పలువురు ఎంపీటీసీలు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

## పౌష్టికాహార లోపంతో ఎవరూ నష్టపోకూడదు

పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త: పౌష్టికాహార లోపంతో ఎవరూ నష్టపోకూడదనే ఉద్దేశంతోనే లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో గర్భిణీస్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందజేస్తున్నట్లు లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్ అన్నారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో సోమవారం



యువజనోత్సవం సందర్భంగా అవసరార్ధులకు పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ఆరోగ్యవంతులైన తల్లులే సమాజానికి ఆరోగ్యవంతమైన బిడ్డలను అందించగలరని చెప్పారు. ప్రభుత్వంతోపాటు స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గర్భిణీస్త్రీలకు, బాలింతలకు పౌష్టికాహార రూపంలో పాలు, బెల్లం, చున్నుండలు, కమలాలు, యాపిల్స్, కొత్త బియ్య, హార్లిక్స్ ప్యాకెట్లు, అరటిపండ్లు, చీర, గాజులుతో కూడిన కిట్‌లను అందజేశారు. తొలుత స్వామి వివేకానందుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పెదపల్లి లక్ష్మణరావు, కోశాధికారి పబ్బిశెట్టి త్రినాథ్‌గుప్తా,క్యాబినెట్ అడ్వయిజర్ ఆకులసాంబశివరావు, డిస్ట్రిక్ట్ ఛైర్‌పర్సన్ సూరినేని ఆంజనేయులునాయుడు, జోన్ ఛైర్మన్ నరసింహాచార్యులు, వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు సిఎస్ఆర్‌కె శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి అంటే రైతుల పండుగ
### -విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య
### -విజ్ఞాన్‌లో వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త: సంక్రాంతి విశిష్టతను ప్రతిబింబించే రంగురంగుల రంగవల్లులు, హరిదాసు సంకీర్తనలు, కోలాటాలు,జానపద నృత్యాలతో చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో సోమవారం నిర్వహించిన ముందస్తు సంక్రాంతి సంబరాలు సందర్శకులను ఆకట్టుకున్నాయి. తెలుగు సంప్రదాయాలు ఉట్టిపడేలా యూనివర్సిటీ ప్రాంగణం పండు



వాతావరణంలో కళకళలాడింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సంక్రాంతి అంటే రైతుల పండుగ అని పేర్కొన్నారు. పంట కోసిన ఆనందంలో రైతు ప్రపంచం ఉండే కాలం అని చెప్పారు. మన పండుల్లో అపారమ శాస్త్రీయత, సంప్రదాయం, సామాజిక ఐక్యత ఉందన్నారు. విద్యార్థులు వాటి అర్థాన్ని తెలుసుకోవాలని





సూచించారు. తెలుగు పల్లెల్లో సంక్రాంతి పర్వదినాల్లో కనిపించే ఉత్సాహం, ఆహ్లాదం, జానపద వినోదకళలు, ఎద్దుల పూజ, గంగిరెద్దులు, రంగవల్లులు,గొబ్బెమ్మలు, గాలిపటాలు అన్నీ జన జీవితంలో కొత్త ఉత్సాహాన్ని నింపుతాయన్నారు. తమ విద్యాసంస్థలో ప్రతి పండుగను విద్యార్థుల భాగస్వామ్యంతో వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా మారిందన్నారు. సంస్కృతి-సంప్రదాయాలపై గౌరవం పెంపొందించే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలు అవసరమని చెప్పారు. అదే సమయంలో పాత పద్ధతులను అనుసరించేటప్పుడు వాటి వెనుక ఉన్న సారాంశాన్ని తెలుసుకొని సృజనాత్మకతతో ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు.

**కళకళలాడిన యూనివర్సిటీ ప్రాంగణం:**

సంక్రాంతి సంబరాలతో విజ్ఞాన్ యూనివర్సిటీ ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో మెరిసి అందర్నీ ఆకట్టుకున్నారు. గోమాత పూజలు, పొంగల్ వంటలు, భోగిపళ్ళు పంపిణీ, చెరుకుగడల అలంకరణ, రంగురంగుల ముగ్గులు, భోగి మంటలు, బొమ్మల కొలువుల వంటి ఆయా కార్యక్రమాలతో పండుగ సందడి నెలకొంది. సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి నృత్యాలు,జానపద గీతాలు ఆకట్టుకున్నాయి. హరిదాసుల సంకీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, డోలు-సన్నాయి వాయిద్యాలు పండుగ శోభను మరింత పెంచాయి. విశ్వవిద్యాలయం ప్రాంగణమంతా రంగు రంగుల శోభతో నిండిపోగా, విద్యార్థులు ఆనందోత్సాహాలతో సంక్రాంతి సంబరాలను జరుపుకున్నారు. పెద్దలు-చిన్నలు కలిసి భాగస్వామ్యంతో జరుపుకునే సంక్రాంతి సామాజిక ఐక్యతకు ప్రతీక అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో వర్సిటీ వీసి పి.నాగభూషణ్, సీఈవో డాక్టర్ మేఘన కూరపాటి, రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు, ఆయా విభాగాల డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు
### -తెనాలి డిఎస్పీ జనార్ధనరావు

పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త: గంజాయి, మాదక ద్రవ్యాలను విక్రయించినా, వినియోగించినా శిక్షార్హులు అవుతారని తెనాలి డిఎస్పీ జనార్ధనరావు హెచ్చరించారు. నిడుబ్రోలు టిడ్కో గృహాల




సముదాయం వద్ద సోమవారం సంకల్పం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాన్ని నాశనం చేసుకొంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్న విషయాన్ని గుర్తించాలన్నారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నిర్మూలించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ముఖ్యంగా కళాశాల విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని వృధా చేసుకోకుండా చదువుపై ధ్యాసపెట్టి తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చాలని సూచించారు. గంజాయి కార్యకలాపాలపై ప్రత్యేక పోలీసు నిఘా ఉందన్నారు. అనంతరం సంకల్పం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అర్బన్, రూరల్ సిఐలు లావూరి వీరానాయక్, కృష్ణయ్య, ఎస్సైలు వాగాల శ్రీహరి, జగన్మోహనరావు, లక్ష్మి సిబ్బంది పాల్గొన్నారు.

## నిడుబ్రోలు టిడ్కో గృహ సముదాయంలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

పొన్నూరు, జనవరి 12,ప్రభాతవార్త: నిడుబ్రోలు టిడ్కో గృహాల సముదాయంలో సోమవారం ఉదయం కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెనాలి డిఎస్పీ జనార్ధనరావు పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి అక్కడ నివాసం ఉంటున్నవారి వివరాలను తెలుసుకొన్నారు. కొత్త వ్యక్తులెవరైనా ఉంటున్నారా..?అనే వివరాలను అడిగి తెలుసుకొన్నారు. సుమారు 80ద్విచక్రవాహనాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేనటువంటి ఆరు వాహనాలను స్టేషన్‌కు



తరలించారు. అదేవిధంగా ఒక కారును కూడా స్టేషన్‌కు తరలించారు. సరైన పత్రాలు చూపిస్తే వాటిని సంబంధితులకు అప్పగిస్తామన్నారు. అసాంఘిక కార్యకలాపాలు జరిగేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను ఎంచుకొని ఈ ఆపరేషన్ నిర్వహిస్తారని చెప్పారు. ఈ తనిఖీలలో అనుమానితులు,గంజాయి కేసులలో పాత నేరస్తులు,రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు కలిగిన వ్యక్తుల నివాసాలను పరిశీలించడంతో పాటు చట్టవిరుద్ధంగా వ్యవహరించేవారిపై కూడా కఠిన చర్యలు తీసుకొంటామన్నారు.ప్రజలు పోలీసులకు సహకరించి ప్రశాంతమైన వాతావరణంలో జీవనాన్ని కొనసాగించాలని కోరారు. వాహనదారులు నెంబరు ప్లేట్‌పై రాజకీయనాయకులు, సినిమా హీరోలు పేర్లు, బొమ్మల వేసి నెంబరు కనిపించకుండా చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, పద్ధతి మార్చుకొని నెంబర్ ప్లేట్‌పై నెంబరు మాత్రమే ఉండేవిధంగా చూడాలన్నారు. నెంబరు ప్లేట్‌ను దుర్వినియోగం చేసేవారిపై కఠిన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్,రూరల్ సిఐలు లావూరి వీరానాయక్, కృష్ణయ్య, ఎస్సైలు వాగాల శ్రీహరి, జగన్మోహనరావు, లక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లిపరలో పండుగ వాతావరణం



కొల్లిపర, జనవరి 12, ప్రభాతవార్త:సంక్రాంతి పర్వదినానికి అందరూ ఒకే చోట కలుసుకుని గ్రామీణ వాతావరణానికి శోభ తెచ్చే ఆహ్లాదకరమైన సాంప్రదాయాన్ని అనాదిగా కొనసాగిస్తున్న కుటుంబాలు ఆదర్శంగా నిలుస్తున్నాయి.మండల కేంద్రమైన కొల్లిపరకు చెందిన ఆరిమండ,ఉయ్యూరు,బొంతు,రెడ్డి,గుదిబండి,జొన్నల వంశీయులు పరస్పరం కలుసుకుని యోగక్షేమాలు తెలుసుకున్నారు.దూరప్రాంతాలలో నివసించే ఈ వంశీయులంతా జన్మభూమికి చేరుకుని సంక్రాంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం పూర్వం నుంచి వస్తోంది.ముఖ్యంగా ఆడపడుచులను ఆహ్వానించి పసుపు,కుంకుమ,దుస్తులు అందజేసి దీవించి పంపించడం ఆనవాయితీగా వస్తోంది.దేవతలకు పూజా కార్యక్రమాలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.ఈ వంశీయులు ఏర్పాటు చేసిన సామూహిక విందుకు 8 వేల మంది హాజరవటం విశేషం.దీంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.ఈ వంశీయులంతా సంతోషంతో గడిపారు.

